# కరీంనగర్ వార్త


బుధవారం 25, జనవరి 2023 | 16 పేజీలు


## మోడల్ పాఠశాలలను ప్రారంభోత్సవానికి సన్నద్ధం చేయాలి



16లో...



## అంజన్నను దర్శించుకున్న

# జనసేన అధినేత

వారాహి వాహనానికి శాస్త్రోక్తంగా పూజలు

భారీగా తరలివచ్చిన అభిమానులు

2లో..

**మల్యాల, ప్రభాత వార్త:** పవన్ స్టార్ పవన్ కళ్యాణ్ మంగళవారం మల్యాల మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయంలో శ్రీ స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆయనకు ఘన స్వాగతం పలికి ఆలయంలో శ్రీ స్వామివారికి ప్రత్యేక పూజలను అర్చనలు అభిషేకాలను నిర్వహించారు. అనంతరం తన ప్రచార రథం వారాహి వాహనంకు కొండగట్టు అర్చకులు వేద పండితులతో శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. పవన్ కళ్యాణ్ షెడ్యూల్ ప్రకారం ఉదయం 11 గంటలకు ఉండగా గంట ఆలస్యంగా చేరుకోగా ఆయన అభిమానులు ఆలయానికి విచ్చేసిన భక్తులు పవన్ రాక కోసం పెద్ద ఎత్తున వేచి చూశారు.



## 317 జీఓ అమలుతో..

# అలజడి

- బదిలీలకు అవకాశమివ్వాలంటున్న ఉపాధ్యాయులు
- జీరో సర్వీస్ నిబంధన మార్గదర్శకాల్లో చేర్చాలి
- స్పౌజ్ సమస్యను పరిష్కరించాలి

2లో..



**కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త:** జిల్లాల పునర్విభజనలో భాగంగా ప్రభుత్వం అమలు చేసిన జీవో 317 వివాదాస్పదంగా మారింది, రాష్ట్రపతి ఉత్తర్వుల ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం 202, డిసెంబర్ 6న 317 జీవోను అమలు చేసేందుకు శ్రీకారం చుట్టింది. ఉద్యోగులు, ఉపాధ్యాయులకు ఈ జీవో వర్తింపజేయడంతో అలజడి మొదలైంది. జీవోను సక్రమంగా అధ్యయనం చేయకుండా ఉద్యోగ సంఘాల నేతలను సంప్రదించకుండా ఆగమేఘాలపై జీవోను అమలు చేశారనే విమర్శలు ఇప్పటికీ వెల్లువెత్తుతున్నాయి.

## ప్రాంతీయ ఆసుపత్రిలో డీఈఐసీ సేవలు



2లో...

- 5 పడకల సామర్థ్యంతో డయాలసిస్ యూనిట్ మంజూరు
- జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

**వేములవాడ, ప్రభాతవార్త :** వేములవాడ ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రికి డిఈఐసీ, 5 పడకల సామర్థ్యంతో డయాలసిస్ యూనిట్ మంజూరు అయ్యాయని, త్వరలోనే ఈ సదుపాయాలను రోగుల సౌకర్యార్థం అందుబాటులోకి తీసుకువస్తామని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. మంగళవారం వేములవాడ పట్టణం తిప్పాపూర్‌లోని వందపడకల ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిని క్షేత్రస్థాయిలో సందర్శించారు.

## 1.16 కోట్లతో సుందరీకరించిన కూడళ్లను

# ప్రారంభించిన మంత్రి ఈశ్వర్



2లో..

**గోదావరిఖని, ప్రభాతవార్త:** గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో ప్రధాన కూడలిని సుందరీకరించి నిర్మించిన అమరవీరుల స్మారక స్థూపాన్ని, రాజేష్ థియేటర్ సమీపంలో మార్కండేయ కాలనీ టి పాయింట్ వద్ద ఆధునీకరించిన మరో జంక్షన్‌ను రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ మంగళవారం ప్రారంభించారు. గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో అమరవీరుల స్థూపంతోపాటు నాలుగు సింహాలతో స్టాచూను అలంకరించి ఏరా ్పటు చేసిన స్థూపాన్ని, రాజేష్ థియేటర్ సమీపంలో వాటర్ ఫౌంటెన్‌తోపాటు జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ఆవిష్కరించారు.

# అంజన్నను దర్శించుకున్న జనసేన అధినేత

మొదటి పేజీ తరువాయి...

పవన్ కళ్యాణ్ షెడ్యూల్ ప్రకారం ఉదయం 11 గంటలకు ఉండగా గంట ఆలస్యంగా చేరుకోగా ఆయన అభిమానులు ఆలయానికి విచ్చేసిన భక్తులు పవన్ రాక కోసం పెద్ద ఎత్తున వేచి చూశారు. కాగా జనసేన అధినేత ఆలయంలో ప్రత్యేక పూజలు జరిపిన అనంతరం వాహన పూజన కేంద్రం వద్ద వారాహిపై నిలబడి అభిమానులందరికి అభివాదం చేసి కొండగట్టు అంజన్న స్వామి ఆశీర్వాదం వల్లనే తాను గతంలో పెద్ద విద్యుత్ ప్రమాదం నుండి బయటపడ్డానని ఆ స్వామి వారిని దర్శించుకుని వాహనాన్ని కూడా ఇక్కడే పూజలు జరిపించుకోవాలని వచ్చానని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కూడా జనసేన ప్రజల వెంటే పోరాటం చేస్తుందని, తాను తుది శ్వాస ఉన్నంతకాలం తెలంగాణ, ఆంధ్ర రెండు రాష్ట్రాల ప్రజల అభివృద్ధి కోసం సంక్షేమం కోసం పనిచేస్తానని అన్నారు. తెలంగాణ ప్రాంత వాసులు పోరాట పటిమ కలిగిన వారిని అభివృద్ధి సంక్షేమం కోసం సామాన్యులకు న్యాయం కోసం తెలంగాణలో కూడా జనసేన ఎన్నికలలో పోటీ చేస్తుందని కూడా ఆయన పేర్కొన్నారు. దుష్టశక్తుల నుండి ప్రజలను రక్షించేందుకే వారాహి పేరు పెట్టానని, దానిని అంజన్న వద్ద పూజలు జరిపి బయలుదేరుతున్నానని, రెండు తెలుగు రాష్ట్రాల అభివృద్ధి సంక్షేమం కోసం పోరాటమే తన లక్ష్యమని పవన్ తెలిపారు. తన పోరాటంలో శ్రీ స్వామివారి ఆశీస్సులతో పాటుగా ఇక్కడి నుండి ధర్మపురి వెళ్ళి నారసింహ యాత్రను కూడా కొండగట్టు అంజన్న స్వామి ఆశీస్సులతో ముందుకు వెళ్తామని, తెలంగాణ గడ్డ తెలంగాణ తల్లి అభివృద్ధి ప్రజల సంక్షేమం కోసం జనసేన పనిచేస్తుందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఆయన జై తెలంగాణ నినాదాలు ఇవ్వడంతో అభిమానులు కేరింతలు వేశారు.



**పవన్‌కు గజమాలతో స్వాగతం..:** పవన్ స్టార్ పవన్ కళ్యాణ్ రాక సందర్భంగా వేల సంఖ్యలో ఆయన అభిమానులు కొండగట్టుకు చేరుకుని భారీ క్రేన్ సహాయంతో గజమాలను వేసి ఘనంగా సన్మానించారు. కాగా అభిమానులతో కొండగట్టు ఆలయం పరిసరాలన్ని నిండిపోగా ఆయనతో వెళ్ళేందుకు అభిమానులు అడుగడుగున పెద్ద సంఖ్యలో ఆలయంలోకి ప్రవేశించడానికి ప్రయత్నించగా పోలీసులు వారిని వారించారు.

**పవన్ రాకతో అవస్థలు పడ్డ భక్తులు..:** పవన్ కళ్యాణ్ పర్యటన సందర్భంగా సుధూర ప్రాంతాల నుండి ఆంజనేయ స్వామిని దర్శించుకునేందుకు వచ్చిన వందలాది మంది భక్తులు అనేక అవస్థలు పడ్డారు. ఆలయంలో సర్వదర్శనాలు తో పాటు వాహన పూజలను కూడా నిలిపివేయడంతో వివిధ ప్రాంతాల నుండి కొత్త వాహనాలను పూజ చేయించడానికి వచ్చి కుటుంబ సభ్యులతో పిల్లలతో అనేక అవస్థలు పడ్డారు. పవన్ కళ్యాణ్ మధ్యాహ్నం 2 గంటలకు వెళ్ళిపోగా, సుదూర ప్రాంతాల నుండి వచ్చిన వాహనదారులు ఆలయ అధికారులు తీరుపై మండిపడ్డారు. ముందే ప్రకటన చేస్తే తాము వచ్చేవారము కాదని హుజురాబాద్‌కు చెందిన వాహనదారుడు ఆవేదన వ్యక్తం చేశారు.

**భక్తులకు లాఠీ రుచి చూపించిన పోలీసులు..:** కొండగట్టులో మంగళవారం కావడంతో పెద్ద ఎత్తున భక్తులు తరలిరావడం పవన్ స్టార్ పవన్ కళ్యాణ్ అభిమానులతో ఆలయ పరిసరాలన్ని రద్దీగా మారడంతో పోలీసులకుభద్రత సవాల్‌గా నిలిచింది. దీంతో ఎక్కడికక్కడే ఇటు భక్తులను వారించి అభిమానులను కూడా నియంత్రించే క్రమంలో పోలీసులు తమ లాఠీ రుచి చూపించారన్న విమర్శలు తీవ్రంగా వచ్చాయి. గుంపులు గుంపులుగా పవన్‌ను వారాహి వాహనంను చూడడానికి ఆయన వెంట అనుసరించే క్రమంలో పోలీసులు వారిని చెదరగొట్టేందుకు పలుమార్లు ప్రయత్నించారు. ఈ క్రమంలో సాధారణ భక్తులతో పాటు మీడియాను లెక్కచేయకుండా పోలీసులు అడ్డుకోవడం కూడా వివాదాస్పదంగా మారింది. కవరేజ్‌కి వచ్చిన మీడియాను కూడా పోలీసులు నిర్బంధించి తరిమివేయడం కూడా మీడియ అసంతృప్తి వ్యక్తం చేసింది. దీంతో పలుచోట్ల విలేకరులు అవమానానికి గురయ్యారు. మరోవైపు గంటల తరబడి క్యూలైన్‌లో దర్శనం కోసం వేచి ఉన్న భక్తులు కూడా ఆందోళన చేసి అసహనాన్ని వ్యక్తం చేశారు.





# ప్రాంతీయ ఆసుపత్రిలో డీఈఐసీ సేవలు

మొదటి పేజీ తరువాయి...

డిఈఐసీ(డిస్ట్రిక్ట్ అర్లీ ఇంటర్ వెన్షన్ సెంటర్) ద్వారా అప్పుడే పుట్టిన నవజాత శిశువులకు ఏమైనా ఇబ్బందులు ఉంటే పిడియాట్రిక్ డాక్టర్ పర్యవేక్షణలో వైద్యసేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కేంద్రంలో ఇద్దరు వైద్యులతో పాటు పది మంది సిబ్బంది వైద్య సేవలు అందిస్తారని అన్నారు. 5 పడకల సామర్థ్యంతో డయాలసిస్ యూనిట్ మంజూరైందని తెలిపారు. త్వరలోనే వీటిని రోగుల సౌకర్యార్థం అందుబాటులోకి తీసుకువస్తామని అన్నారు. ప్రసూతి విభాగాన్ని సందర్శించి డెలివరీ అయిన మహిళలతో మాట్లాడి వైద్య సేవల తీరుపై కలెక్టర్ ఆరా తీశారు. ప్రజల ఆరోగ్య సంరక్షణకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతమిస్తుందని తెలిపారు. ఆసుపత్రిలో టాయిలెట్ నిర్మాణ పనులను చేపట్టి త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ అన్వేష్‌ను ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి వేములవాడ మండలం అనుపురం గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు క్యాంపును తనిఖీ చేశారు. ఇప్పటివరకు ఎంతమందికి క్యాంపు ద్వారా కంటి పరీక్షలు చేశారనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. క్యాంపు నిర్వహణపై ప్రజలందరికీ



అవగాహన కల్పించాలని, గ్రామంలో 18 సంవత్సరాలు పైబడిన వారందరూ కంటి పరీక్షలు చేసుకునేలా చూడాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి, జిల్లా వైద్యాధికారి డాక్టర్ సుమన్ మోహన్‌రావు, మున్సిపల్ కమిషనర్ అన్వేష్, ఆసుపత్రి పర్యవేక్షకులు డా.మహేష్‌రావు తదితరులు ఉన్నారు.

## 1.16కోట్లతో సుందరీకరించిన కూడళ్లను

# ప్రారంభించిన మంత్రి ఈశ్వర్



66లక్షల రూపాయల వ్యయంతో చౌరస్తా కూడలిని, 50లక్షల రూపాయలతో రాజేష్ థియేటర్ సమీపంలోని కూడలిని ఆధునీకరించి నిర్మించారు. ఈ నిర్మాణాలను మంత్రి ఆవిష్కరించారు. కార్యక్రమంలో పెద్దపల్లి ఎంపీ బోర్లకుంట వెంకటేష్ నేత, రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్, రామగుండం నగర మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, డిప్యూటీ మేయర్ నడిపల్లి అభిషేక్ రావు, జిల్లా అడిషనల్ కలెక్టర్ కుమార్ దీపక్, నగర కమీషనర్ బి.సుమన్ రావుతోపాటు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు పాతపల్లి ఎల్లయ్య యాదవ్, అడ్డాల రామస్వామి, బాలరాజ్‌కుమార్, ఇంజపురి పులేందర్, దాతు శ్రీనివాస్, మూల విజయారెడ్డి, జనగామ కవిత సరోజిని, పాముకుంట్ల భాస్కర్, పెంట రాజేష్, కుమ్మరి శ్రీనివాస్, రమణారెడ్డి, దొంత శ్రీనివాస్, కల్వచర్ల క్రిష్ణ వేణి భూమయ్య, దాతు శ్రీనివాస్ తదితరులున్నారు.

# 317 జీవో అమలుతో అలజడి

(మొదటి పేజీ తరువాయి..)

తెలంగాణలో జోనల్ వ్యవస్థలో మార్పులు, చేర్పులకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఆ తరువాత జోన్‌లను ఏర్పాటు చేసింది. రాష్ట్రపతి ఉత్తర్వుల ప్రకారం ఉద్యోగాల కేటాయింపు స్థానికత ఆధారంగానే జరగాలని ఉన్నప్పటికీ సీనియారిటీని ప్రాతిపదికన తీసుకుని జూనియర్లకు నష్టం జరిగేలా చేశారని ఒకవైపు ఉపాధ్యాయులు, ఉద్యోగులు, మరో వైపు సంఘాల నాయకులు విమర్శలు చేస్తున్నారు. ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చి షెడ్యూల్‌ను ప్రకటించింది. మార్గదర్శకాలు ప్రకటించాల్సి ఉంది. ఈ నేపథ్యంలో 317 జీవో ఆధారంగా స్థానికేతర జిల్లాలకు వెళ్లిన టీచర్లు ప్రస్తుతం జరగబోయే బదిలీల్లో అవకాశాలు కల్పించాలని ఆందోళన చేస్తున్నారు. రోజు రోజుకు ఆందోళన తీవ్రమవుతుంది. బదిలీలకు రెండేళ్ల సర్వీస్ నిబంధన ఎంత మేరకు సమంజసమంటున్నారు. జీరో సర్వీస్‌ను అమలు చేసి బదిలీలకు అవకాశం ఇవ్వాలంటున్నారు. అంతే కాకుండా వేర్వేరు ప్రాంతాల్లో పనిచేస్తున్న భార్యాభర్తలు(స్పౌజ్) ఒకేచోట పనిచేసే అవకాశం కల్పించాలని ఆందోళన చేస్తున్న సంగతి తెలిసిందే. రెండు రోజులుగా ప్రగతి భవన్‌ను ముట్టడి ంచారు. భార్యాభర్తలు, పిల్లలతో సహా ఈ ఆందోళనలో పాల్గొని న్యాయమైన సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నినాదాలిచ్చారు. ఆందోళన చేస్తున్న ఉపాధ్యాయులను పోలీసులు అరెస్టు కూడా చేశారు. బదిలీలు, పదోన్నతులు కల్పించేందుకు ప్రభుత్వం షెడ్యూలు ప్రకటించినప్పటికీ మార్గదర్శకాలు జారీ చేయకుండా జాప్యం చేయడానికి 317 జీవో ఆధారంగా బదిలీ అయిన ఉపాధ్యాయుల ఆందోళనే కారణంగా చెప్పవచ్చు. ఆందోళన ఫలితంగా మార్గదర్శకాలు జారీ చేయడానికి ఒకవైపు ప్రభుత్వం, మరో వైపు అధికారులు ఆలోచనలో పడ్డారు. 317 జీవో ప్రకారం వేర్వేరు చోట పనిచేస్తున్న భార్యాభర్తలు రాష్ట్ర వ్యాప్తంగా 2100 మంది ఉన్నట్లు సమాచారం. సదరు జీవో ఆధారంగా బదిలీలు కొన్ని జిల్లాల్లో మాత్రమే చేపట్టారు. రాష్ట్రంలో 33 జిల్లాలు ఉండగా కేవలం 19 జిల్లాల్లో మాత్రమే బదిలీల ప్రక్రియ పూర్తి చేసి జూనియర్‌లకు నష్టం కలిగేలా చేశారని పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు విమర్శిస్తున్నారు. స్పౌజ్ సమస్యను పరిష్కరించకపోతే ఆందోళన మరింత ఉధృతమయ్యే అవకాశాలు లేకపోలేదు. మార్గదర్శకాలు విడుదల కాక ముందే ప్రభుత్వం స్పందించాలంటూ ఉపాధ్యాయులు చేస్తున్న ఆందోళన ఎంత మేరకు సఫలీకృతం అవుతుందో వేచి చూస్తున్నారు. 317 జీవోతో సీనియర్లకు ప్రయోజనం కలగగా జూనియర్లు స్థానిక జిల్లాలను వదిలి స్థానికేతర జిల్లాలకు వెళ్లాల్సి రావడం బాధాకరమని ఉపాధ్యాయ సంఘాల నాయకులు అంటున్నారు. ఇదిలా ఉండగా ముందుగా స్కూల్ అసిస్టెంట్లకు ఆ తరువాత ఎస్‌జిటిలకు పదోన్నతులు కల్పించే యోచనలో ప్రభుత్వం, అధికారులు ఉన్నారు. పదోన్నతుల ద్వారా ఖాళీ అయ్యే స్కూల్ అసిస్టెంట్ పోస్టుల్లో ఎస్‌జిటిలకు పదోన్నతి కల్పించనున్నారు. స్కూల్ అసిస్టెంట్లు ప్రధానోపాధ్యాయులుగా పదోన్నతులు పొందనున్నారు. మిగిలిన పోస్టులను డిఎస్సీ ద్వారా భర్తీ చేసేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఏది ఏమైనప్పటికీ 317 జీవోతో నష్టపోయిన ఉపాధ్యాయులకు న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు కోరుతున్నారు.

# పద్మశాలీల ఐక్యతకు మార్కండేయుని సేవలు ఆమోగం-పద్మశాలి నాయకులు

రామగిరి, జనవరి24, ప్రభాతవార్త



పద్మశాలీల ఐక్యతకు కోసం మార్కండేయ చేసిన సేవలు ఆమోఘమని, మార్కండేయుని స్ఫూర్తితో పద్మశాలీలంతా ఐక్యమత్యంతో ఉండాల్సిన అవసరం ఉందన్నారు తెలంగాణ పద్మశాలి ఉద్యోగ సంఘం నాయకులు. వివరాల్లోకి వేళ్ళితే రామగిరి మండలంలోని బేగంపేట్ పురాతన ఆలయం శ్రీశివ పంచాయతన, శ్రీసుబ్రమణ్యస్వామి సహిత, శివ భక్త మార్కండేయస్వామి ఆలయంలో మంగళవారం మాఘమాసం శుద్ధ తదియ పురస్కరించుకొని శ్రీమార్కండేయ స్వామి జయంతిని సందర్భంగా పాలు, పంచామృతం, పూలను సమర్పించి టేంకాయలు కొట్టారు పద్మశాలి నాయకులు. అనంతరం ఆలయ పూజారులు కోటగడ్డల శివ చందర్, క్యాసనూరి రవితేజలు ప్రత్యేక అర్చనలు, రుద్రాభి షేకంతో పాటు ప్రత్యేక పూజలను నిర్వహించి పద్మశాలీలకు అక్షితలందించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పద్మశాలీల ఐక్యతకు కోసం మార్కండేయ చేసిన సేవలను వివరించారు. అదే విధంగా ఆయన స్ఫూర్తితో పద్మశా లీలంతా ఐక్యమత్యంతో ఉండాల న్నారు. ఈకార్యక్రమంలో తెలంగాణ పద్మశాలి ఉద్యోగ సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు తుమ్మ మధుసూధన్, రాష్ట్ర కమిటీ సభ్యులు తాటిపాముల దత్తాద్రి, పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి కొలిపాక సారయ్య, అసోసియేట్ అధ్యక్షులు అనబత్తుల కోటేశ్వరరావు, ఉపాధ్యక్షులు మారుత నారాయణ, గుడిమల్ల సత్యనారాయణ, పరికి పండ్ల కోటేశం, కార్యవర్గ సభ్యులు మామిడాల కరుణాకర్, సభ్యులు తాటికొండ శంకర్, భవన నిర్మాణ సంఘం జిల్లా అధ్యక్షులు చిలువేరు స్వామినేత, చిందం సదానందంనేత, పెగడ రమేష్‌నేత, తదితరులున్నారు.

# అధ్వాన్నంగా మారినా రోడ్డు పరిస్థితి., ఎనిమిది నెలలు గడిచినా మరమ్మత్తు లేదు

## -ఒడ్డెర కాలనీ వాసులగోడు

## ప్రజాప్రతినిధులకు, అధికారులకు పట్టదా...?

మల్లాపూర్ - ప్రభాతవార్త :



గత వర్షాకాలంలో వర్షప్రభావానికి రోడ్డు కొట్టుకుపోయి ఎనిమిది నెలలు గడిచినా ఇంత వరకు ప్రజాప్రతినిధులు గాని, అధికారులు గానీ పట్టించుకోలేదని మల్లాపూర్ మండల కేంద్రంలోని ఒడ్డెర కాలనీవాసులు వాపోతున్నారు. రోడ్డు అధ్వాన్నంగా మారడంతో రాకపోకలకు ఇబ్బందులకు గురవుతున్నామని నాణ్యత ప్రమాణాలు పాటించకపోవడం, నిర్లక్ష్యానికి నిదర్శనమే రోడ్డు పరిస్థితి అని తెలిపారు. ఇట్టి రోడ్డు పరిస్థితిగా సరిగా లేకపోవడంతో ప్రయాణీకులకు రాకపోకల్లో ఇబ్బందులు ఎదురవుతున్నాయని వాహనాలు సైతం దెబ్బతింటున్నాయని ఒడ్డె కాలనీ వాసుల గోడు ప్రజాప్రతినిధులకు, అధికారులకు పట్టదా..?అని ప్రశ్నించారు. వెంటనే ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి రోడ్డు మరమ్మత్తులు చేపట్టాలని కోరారు.

# ఘనంగా మార్కండేయ జయంతి వేడుకలు

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని శ్రీశివ మార్కండేయ కోటి నవదుర్గా ఆలయంలో మార్కండేయ జయంతిని పురస్కరించుకొని పద్మశాలీ కులోన్నతి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో విశేష పూజలు, అభిషేకాలు, ధ్వజారోహనం నిర్వహించి, పుర వీధుల గుండా శోభాయాత్ర నిర్వహించారు. ముందుగా ఆలయంలో జెండావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలీ సంఘ జిల్లా అధ్యక్షుడు రుద్ర శ్రీనివాస్, పద్మశాలీ సంఘ అధ్యక్షుడు జక్కుల ప్రసాద్, ఉపాధ్యక్షుడు రాదం అశోక్, కార్యదర్శి కైరంకొండ రాజగంగాధర్, నాయకులు నారాయణ, రమేష్, మనోజ్, దాసరి రాజశేఖర్, పెండెం గణేష్, గడ్డం మధు, జిల్లా ధనుంజయ్, అశోక్, ఎస్.పి.ప్రసాద్, భూమానందం, సుధాకర్, లక్ష్మయ్య, నరేష్, గంగాధర్, లక్ష్మీపతి, శ్రీను, భాస్కర్, వెంకటేష్, అజయ్, మురళి, భూమయ్య, మురళీధర్, అశోక్, మహేష్, అశోక్, ప్రవీణ్, పద్మశాలీ కుల బాంధవులు తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక వేత్త రాంరెడ్డి మృతి తీరని లోటు

## -సామాక్య జీతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు

మానకొండూర్, ప్రభాతవార్త :



మానకొండూర్ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు, కొండపల్కల సర్పంచ్ నల్ల వంశీధర్‌రెడ్డి తండ్రి రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు, ప్రముఖ సామాజికవేత్త నల్ల రాంరెడ్డి మృతి బాధాకరమని, నేటి తరానికి తీరని లోటని రైతు ఉద్యమ నాయకుడు, ఓసీ సామాజిక సంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మంగళవారం కొండపల్కల లోని తన స్వగృహం లో అనారోగ్యంతో రాంరెడ్డి మృతి చెందారు. సర్పంచ్ నల్ల వంశీధర్‌రెడ్డిని, వారి కుటుంబ సభ్యులను పోలాడి రామారావు, పలువురు ప్రజా ప్రతినిధితో కలిసి పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఎందరో నిరుపేద విద్యార్థులకు రాంరెడ్డి ఆర్థికంగా చేయూత నిచ్చి అండగా నిలిచారని, ఉపాధ్యాయునిగా, సామాజిక వేత్తగా ఎంతో కృషి చేసిన మేధావి రాంరెడ్డి మరణం తీరని లోటని రామారావు పేర్కొన్నారు. మృతుడు రాంరెడ్డి పార్థీవ దేహానికి పోలాడి రామారావు పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులు అర్పించారు. రామారావు వెంట ఉమ్మడి జిల్లా రెడ్డి సంఘాల జేఏసీ అధ్యక్షుడు పెండ్యాల రాంరెడ్డి, నాయకులు పోలాడి వంశీధర్‌రావు, ముద్దసాని శ్రీధర్‌రెడ్డి, కొండ్ర సంపత్ కుమార్, గంగుల రవి తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతో మానసిక ఒత్తిడి దూరం


## -సామాక్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు

మానకొండూరు,ప్రభాతవార్త :



నిత్యం బిజీ లైఫ్ లో క్రీడలతో మానసిక ఒత్తిడిని దూరం చేస్తూ దేహదారుడ్యానికి ఎంతో మేలు చేస్తాయని రైతు సంఘాల నాయకుడు,ఓసి సామాజిక సంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు అన్నారు. మంగళవారం మానకొండూరు మండల కేంద్రంలో క్రికెట్ పోటీలను సర్పంచ్ పోలాడి కవిత వంశీధర్‌రావు ఆధ్వర్యంలో నిర్వహించారు. పోలాడి రామారావు, ప్రజాప్రతినిధితో కలిసి క్రికెట్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా పోలాడి రామారావు మాట్లాడుతూ యువత క్రీడల్లో రాణించాలన్నారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో వన్నారం సర్పంచ్ పోలాడి కవితావంశీధర్‌రావు, ఉపసర్పంచ్ బుద్దుల తిరుపతి, శంశాబాద్ సర్పంచ్ దొబ్బ రమేష్, గట్టుదుద్దెనపల్లి ఎంపీటీసీ ఆకుల నర్సింగారావు, నాయకులు కొండ్ర సంపత్, గంగుల రవి, పోలాడి వంశీధర్‌రావు వన్నారం, షెంశాబాద్, గట్టుదుద్దెనపల్లి గ్రామాల క్రడాకారులు, పలువురు క్రీడా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు



# 18 సం.లు నిండిన ప్రతి ఒక్కరు నమోదు చేసుకోవాలి

## -బిఎల్ఓ సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు నజీయాబేగం

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



18సం.లు నిండిన ప్రతి ఒక్కరూ విధిగా ఓటు హక్కును నమోదు చేసుకోవాలని బిఎల్ఓ సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు నజీయాబేగం తెలిపారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ ఈనెల 25న జాతీయ ఓటరు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని కోరారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం మన భారతదేశమని ఓటు ద్వారా ఐదేళ్ళకు ఒకసారి పాలకులను ప్రజలే స్వయంగా ఎన్నుకునేందుకు అవకాశం ఉందన్నారు. అందుకే భారతదేశంలో ఓటు హక్కుకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. ప్రజలు తన ఓటు హక్కుతో నచ్చిన వారిని అందలం ఎక్కించగలరని నచ్చకపోతే పదవిలో నుంచి దింపేయగల పవర్ ఓటు హక్కు ఉన్న వారికే సాధ్యమవుతుందన్నారు. 18సం.లు నిండిన ప్రతి ఒక్కరు ఓటు అనే బ్రహ్మాస్త్రంతో శాసించగలిగే హక్కును భారత రాజ్యాంగం మనకు కల్పించిందని ఎంతో విలువైన ఓటుహక్కును అందరికి కల్పించేందుకు గాను ఏటా కేంద్ర ఎన్నికల సంఘం విస్తృతంగా ప్రచారం చేస్తూ ఓటరు నమోదు కార్యక్రమాన్ని చేపడుతుందన్నారు. జాతీయ ఓటర్ల దినోత్సవం రోజున ప్రతి ఏటా బూత్ స్థాయిలో, ఆన్‌లైన్‌లో కొత్త ఓటర్ల నమోదు కోసం దరఖాస్తులను స్వీకరిస్తారు. విధిగా 18సం.లు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలి.

# అక్రమ ప్రైవేట్ వాహనాల తనిఖీ

కోరుట్ల, ప్రభాతవార్త



ఆర్టీసీ, రవాణా సంయుక్తంగా పట్టణంలో అక్రమ ప్రయాణాలు సాగిస్తున్న ప్రైవేట్ వాహనాలపై తనిఖీ నిర్వ హించారు. కోరుట్ల-రాయికల్, కోరుట్ల - జగిత్యాల రూట్‌లలో సరి యైన పత్రాలు, ఫిట్‌నెస్ లేని, పరిమితికి మించి ప్రయాణీకులకు తీసుకు వెళ్తున్న సుమారు 30వాహనాలు తనిఖీ చేయగా, అందులో 10వాహనాలు సీజ్ చేశారు. సుమారు రూ. 2లక్షల30వేల జరిమానాలు విధించినట్లు ఎంఈఐ రంజిత్‌కుమార్ తెలిపారు. ఈ కార్యక్ర మంలో సెక్యూరిటీ హెడ్ కానిస్టేబుల్ మహేందర్‌రెడ్డి, బస్టాండ్ కంట్రోలర్ ఎన్.కె.రావు, కార్గో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ రమేష్‌రావు, సీఆర్‌సీ రామ్మోహన్, తిరుమలరావు, లక్ష్మణ్, గోపాల్, శ్రావణ్, నౌనిలాల్ తదితరులు పాల్గొన్నారు.

# గణిత, శాస్త్రీయ వైజ్ఞానిక ప్రదర్శన

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



పట్టణంలోని శ్రీనారాయణ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ పాఠశాలలో గణిత, శాస్త్రీయ వైజ్ఞానిక ప్రదర్శన మంగళవారం ఏర్పాటు చేశారు. ఈ ప్రదర్శనలో ట్రాఫిక్ రూల్స్, మంచి అలవాట్లు, కాలుష్య నివారణ పద్ధతులు ప్రదర్శించారు. నెంబర్స్, ఫ్లవర్స్, పెట్ ఎనిమల్స్ వంటి వాటిని నర్సరీ విద్యార్థులచే ప్రదర్శింపజేశారు. త్రిడీ స్క్రీన్, ఎర్లీ మ్యాన్ సర్వేస్‌లను 6,7,8వ విద్యార్థులు ప్రదర్శించారు. ఈ ప్రదర్శనలను మున్సిపల్ చైర్మెన్ అన్నం లావణ్యఅనీల్‌లు తిలకించి పిల్లలను అభినందించారు. అనంతరం చైర్మెన్‌ను పాఠశాల నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ జ్యోతిర్మయి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం

**-- కళ్యాణానికి హాజరైన ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి**

*వీణవంక, ప్రభాత వార్త:*

వీణవంక మండలంలోని మామిడాలపల్లి గ్రామంలో అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడైన శ్రీ వెంకటేశ్వర స్వామి 11వ బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. పండితులు నమిలకొండ రమణాచార్య స్వామి ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం వేదమంత్రోత్సవాల మధ్య ఘనంగా జరిగింది. శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణానికి ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి హాజరై కళ్యాణాన్ని తిలకించారు. వీరికి అర్చకులు, ఆలయ కమిటీ అధ్యక్షులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ.... ఆలయ



కమిటి కోరిక మేరకు కళ్యాణ మండపం నిర్మాణానికి దాదాపు 20 లక్షల రూపాయలు ఖర్చు అవుతుందని చెప్పడంతో మండపం నిర్మాణానికి సహకరిస్తామని హామీ ఇచ్చారు. గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సి కార్పొరేషన్ ఛైర్మన్ శ్రీనివాస్, గ్రామ సర్పంచ్ సుజాత కిషన్ రెడ్డి, ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి, జడ్పిటిసి మాడ వనమాల సాధవ రెడ్డి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు ఎక్కటి రఘుపాల్ రెడ్డి, సింగిల్ విండో ఛైర్మన్ విజయ భాస్కర్ రెడ్డి, ఎంపిటిసి రజిత పుల్లారెడ్డి, ఎంపిటిసిల ఫోరం జిల్లా అధ్యక్షులు నాగిడి సంజీవ రెడ్డి, నాయకులు కామిడి శ్రీనివాస్ రెడ్డి, సత్తిరెడ్డి, వొరెం మధు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, కార్యకర్తలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మాతాశిశు ఆసుపత్రిని సందర్శించిన జడ్పీ చైర్మన్

*మంథని - ప్రభాతవార్త*



మంథని పట్టణశివారులోని మాతాశిశు ఆసుపత్రిని మంగళవారం జడి ్పచైర్మన్ పుట్ట మధు, ముని ్సపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో మాతాశిశువుల ఆరోగ ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. వారికి అందుతున సేవల గురించి వైదు ్యలతో,ఆసుపత్రి సిబ ్బందితో మాట్లాడారు. ఈ సందర్భంగా పలువురికి కెసిఆర్ కిట్లును అందించారు. ఆసుపత్రిలో మినరల్ వాటర్ ప్లాంటుతో పాటు పెషెంట్ల వెంట వచ్చే బంధువులకు వరండాలో దోమల బెడద లేకుండా ఫ్యాన్లు ఏర్పాటు చేయాలని అదేవిధంగా వైద్యులు ఎక్కువ శాతం నార్మల్ డెలివరిలు జరిగేవిధంగా చూడాలన్నారు. సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, ఆకుల కిరణ్, ఏగోలు శంకర్‌గౌడ్, కౌన్సిలర్ నక్క నాగేంద్ర శంకర్ ఉన్నారు.



## జాతీయ బాలికల దినోత్సవం

*కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:*

మండలంలోని కల్లూర్ కస్తూర్బ గాంధీ బాలికల విద్యాలయంలో జాతీయ బాలికల దినోత్స వం నిర్వహించారు.ఈసందర్భంగా డిసిపిఓ హరీష్ మాట్లాడుతూ ఆడపిల్లల పుట్టుక పట్ల తల్లిదండ్రుల ఆలోచన మరాలని బాల్య వివాహాలు జరుగకుండా చూడాలన్నారు.సమాజంలో బాలికల సంరక్షణ, హక్కులు, ఆరోగ్యం,విద్య,సామాజిక ఎదుగుదలపై పలు అంశాలపై అవగాహణ కల్పించారు.ఈ కార్యక్రమంలో సిడిపిఓ తిరుమలదేవి,అంగన్‌వాడి సూపర్ వైజర్‌లు ప్రేమలత,షమీనాసుల్తానా,షైనీమాథ్యూ,కస్తూర్బ గాంధీ బాలికల ప్రిన్సిపాల్ సుమలత,కస్తూర్బ ఉపాధ్యయ బృందం అంగన్‌వాడి టీచర్,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మార్కండేయ జయంతి

*చందుర్తి, ప్రభాతవార్త :*

చందుర్తి మండల కేంద్రంలో మంగళవారం మార్కండేయ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి మార్కండేయ స్వామి ఆలయంలో యజ్ఞం, కుంకుమ పూజలు నిర్వహించారు. భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్ని వసతులను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చిలుక పెంటయ్య, మాజీ సెస్ చైర్మన్ అల్లాడి రమేష్,

## సహాయ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో మాస్కుల పంపిణీ

*మంథని రూరల్ - ప్రభాతవార్త*



సహాయ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో మంగళవారం కంటివెలుగు క్యాంపుతో పాటు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మాస్కులను పంపిణీ చేశారు. ఐఆర్‌సిఎస్ పెద్దపల్లి జిల్లా కన్వీనర్ కావేటి రాజగోపాల్ సహాకారంతో ఈ మాస్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మాస్కులు ఉపయోగిస్తే ఆరోగ్యంగా ఉంటారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు తూము రవిందర్, ఐఆర్‌సిఎస్ సభ్యులు మేడగోని వెంకటేష్, ఉపాధ్యక్షుడు బొడ్డ సతీష్, కళాశాల ప్రిన్స్‌పాల్ ఉష తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు శిబిరం సందర్శన

*కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:*



మండలంలోని జోగిన్‌పల్లి,సంగెం గ్రామాల్లో నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరాన్ని జిల్లా వైద్య అరోగ్య ప్రోగ్రాం ఆఫీసర్ ఎండి సంయోద్దీన్ సందర్శించారు.వైద్య సేవలు సక్రమంగా నిర్వహించాలని అధికారులకు అదేశించారు. ఈ కార్యక్రమంలో కంటి వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

## జమ్మికుంట ప్రెస్‌క్లబ్ అధ్యక్షున్ని సన్మానించిన ఇల్లందకుంట ప్రెస్‌క్లబ్

*ప్రభాతవార్త, ఇల్లందకుంట :*



కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వ హించిన జమ్మికుంట టియు డబ్ల్యూజే (ఐజేయు) ప్రెస్‌క్లబ్ అధ్యక్ష ఎన్నికలలో నూతన అధ్యక్షునిగా నర్సిని శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నిక కావడం పట్ల ఇల్లందకుంట మండల ప్రెస్‌క్లబ్ రిపోర్టర్లు మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. నర్సిని శ్రీనివాస్ చేసిన సేవలను గుర్తించిన జిల్లా కమిటీ వరుసగా 4వ సారి కూడా జమ్మికుంట ప్రెస్‌క్లబ్ అధ్యక్ష బాధ్యతలను అప్పగించడం హర్షనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లందకుంట మండల ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు భీమన్న, రిపోర్టర్లు శివకుమార్, మధు, భాస్కర్, బాలు, రమేష్, ముంజాల సాయి తదితరులు పాల్గొన్నారు.

**కోరుట్ల వార్త**

## జగిత్యాల ఆర్టీసి డిపో మేనేజర్‌కు సన్మానం

*పెగడపల్లి - ప్రభాతవార్త :*



మండలంలోని లింగాపూర్ గ్రామంలో జగిత్యాల ఆర్టీసీ డిపో మేనేజర్ వెంకట నర్సప్పను లింగాపూర్, శాలపల్లి గ్రామ ప్రజలు సన్మానించారు. ఆర్టీసీ బస్సును జగిత్యాల రాఘపట్నం నుండి ఆగ్గిమల్ల మీదుగా శాలపల్లి, లింగాపూర్ నుండి పెగడపల్లి మండల కేంద్రానికి ఆర్టీసీ బస్సును నూతనంగా ప్రారంభించిన సందర్భంగా సన్మానించారు. నూతన బస్సును ప్రారంభించేందుకు కృషి చేసిన సంక్షేమశాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్, నాయకులు వోరుగంటి రమణరావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శాలపల్లి సర్పంచ్ బొడ్డుతార శంకరయ్య, నాయకులు కౌశెట్టి సత్తయ్య, నులుగొండ మోహన్, రాచరి పద్మ, తడగొండ నరేష్, కౌశెట్టి వీరేశం, బోదనపు మొగిళి తదితరులు ఉన్నారు.

## బాలికలు అన్నిరంగాలలో ముందు ఉండాలి

**సిడిపివో నర్సింగరాణి**

*పెగడపల్లి - ప్రభాతవార్త :*



బాలికలు అన్ని రంగాలలో ముందు ఉండాలని మల్యాల సిడిపివో నర్సింగరాణి అన్నారు. మండలంలోని కెజిబివి పాఠశాలలో మంగళవారం జాతీయ బాలికల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపివో మాట్లాడుతూ బాలికల పట్ల ఎవరు వివక్ష చూపవద్దని, ఆడ పిల్లలు అన్ని రంగాలలో ముందు ఉండాలని కోరారు. అబ్బాయిలతో సమానంగా అమ్మాయిలకు కూడ సమాజంలో సముచిత స్థానం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మేరుగు శ్రీనివాస్, ప్రత్యేక అధికారి సునిత, ఎంపివో మహేందర్, సూపర్‌వైజర్స్ సుభద్ర, మహేశ్వరి ఉన్నారు.

## చిత్రలేఖనం పోటీలు

*కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:*




మండలంలోని కల్లూర్ గ్రామంలో గల మాడల్ స్కూల్ విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలను కోరుట్ల నియోజకవర్గ బిజెపి నాయకులు సురభి నవీన్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టం చదివితే అనుకున్నది సాధించవచ్చు న్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు వనతడుపుల అంజయ్య, గుగ్గిళ్ళ తుక్కారాం, పంచిరి విజయ్, బిజెపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## సెస్ డైరెక్టర్, మార్కెట్ కమిటీ చైర్మన్‌కు సన్మానం

*చందుర్తి, ప్రభాతవార్త :*

చందుర్తి సెస్ డైరెక్టర్‌గా గెలుపొందిన పొన్నాల శ్రీనివాసరావును, రుద్రంగి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నియామకమైన ఏనుగుల శ్రీనివాస్‌ను మంగళవారం చందుర్తి మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఎంపిటిసిలు, సర్పంచులు శాలువాతో సన్మానించారు.

మెటుపల్లి వార్త

# అన్ని వర్గాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

**-మున్సిపల్ చైర్‌పర్సన్ బోయినపల్లి చంద్రశేఖర్‌రావు**

మెట్‌పల్లి - ప్రభాతవార్త :

అన్ని వర్గాల అభివృద్ధి బిఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమని మున్సిపల్ చైర్‌పర్సన్ బోయినపల్లి చంద్రశేఖర్‌రావు తెలిపారు. పట్టణంలోని ఖబురాస్తాన్‌లో స్టోర్ రూం నిర్మాణానికి పట్టణ ప్రగతి నిధులు రూ.3లక్షలు మంజూరు కాగా మంగళవారం మున్సిపల్ వైస్‌చైర్మెన్ శంఖుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పట్టణ ప్రగతిలో ముస్లిం, క్రిస్టియన్, హిందూ స్మశానాల



అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించడం జరిగిందని, అందులో భాగంగా అన్ని వర్గాల స్మశాన వాటికలలో సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. కాగా మల్కాజి ఇంతేజామి పట్టణ అధ్యక్షుడు ఖుతుబోద్దిన్ పాషా ఖబురాస్తాన్‌లో స్టోర్ రూం నిర్మాణానికి నిధులు మంజూరు చేసి నందుకు ఎమ్మెల్యే విద్యా సాగర్ రావుకు, మున్సిపల్ చైర్ పర్సన్ సుజాతకు, వార్డు కౌన్సిలర్ మీనా సుఖేందర్ గౌడ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎస్.కె.నవాబ్, జియా ఉల్ హక్, మహ్మద్ షకీల్, సాదక్ హుస్సేన్, మసూద్, జక్కం బాబు, రెహమాన్, సామి ఇర్ఫాన్, ఇస్మాయిల్, మున్సిపల్ ఏఈ అరుణ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## యాదవ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిని సన్మానించిన ఎమ్మెల్యే

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు అఖిల భారత యాదవ మహాసభ జిల్లా ప్రధాన కార్యవర్గ సభ్యుడు గణవేని మల్లేష్‌యాదవ్ శనివారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘ నాయకులు లక్కం మహిపాల్‌యాదవ్, స్వామి యాదవ్, బండ రాజేందర్‌యాదవ్, కలుసాని రాజన్నయాదవ్, పెద్దగొల్ల రాజు, దేశవేని సత్యనారాయణ, ధనరేకుల సంతోష్‌యాదవ్, బైర రాకేష్‌యాదవ్, బైరి రవియాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## గుండంపల్లిలో కొనసాగుతున్న కంటి వెలుగు కార్యక్రమం

మల్లాపూర్ - ప్రభాతవార్త :

ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రవేశపెట్టిన కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా మండలంలోని గుండంపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరంలో గ్రామ సర్పంచ్ సంతోష్‌యాదవ్, మాజీ సర్పంచ్ దేవయ్యలు కంటి పరీక్షలను మంగళవారం నిర్వహించుకున్నారు. నేటి వరకు 560 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా దగ్గర చూపువి 73కళ్ళ జోడులు అర్డర్ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిహెచ్‌సి డా.వాహిని, క్యాంప్ సూపర్‌వైజర్ శ్రీనివాస్, క్యాంప్ మెడికల్ ఆఫీసర్ డా.రాహుల్ శర్మ, ఆప్తాల్మిక్ ఆఫీసర్ బోడ రమేష్, డేటా ఎంట్రీ ఆపరేటర్ శివకుమార్ వర్మ, ఎఎన్ఎంలు పాల్గొన్నారు.

## ఎసిడి డిపాజిట్ల ప్రక్రియను వెంటనే రద్దు చేయాలి

**-కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు జువ్వాడి కృష్ణారావు**

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :



మెట్‌పల్లి ఇఆర్ఓ కార్యాలయం ముందు రాష్ట్ర ప్రభుత్వం విధించిన ఎసిడి డిపాజిట్ల ప్రక్రియను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు జువ్వాడి కృష్ణారావు ఆధ్వర్యంలో పట్టణ కాంగ్రెస్ శ్రేణులు మంగళవారం ధర్నా నిర్వహించి విద్యుత్ శాఖ అధికారికి వినతి పత్రం సమర్పించారు. ఈ మేరకు జువ్వాడి మాట్లాడుతూ ప్రభుత్వం అక్రమంగా ప్రజలపై విద్యుత్ చార్జీల భారం మోపి సామాన్య ప్రజల నడ్డి విరుస్తుందని గతంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో రెండు నెలలకు ఒకసారి బిల్లు వచ్చేదని ఇప్పుడు రెండు నెలల బిల్లు కలిపి ప్రతి నెల విధిస్తూందని ఇట్టి భారంను ప్రజలపై మోపడాన్ని ప్రభుత్వం మానుకోవాలని తక్షణమే ఎసిడి డిపాజిట్ల ప్రక్రియను రద్దు చేయాలని లేనిపక్షంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో సిఎం కార్యాలయం ముట్టడిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌సీనియర్ నాయకులు మాజీ ఎంపిపి కోటగిరి వెంకటస్వామి, పట్టణ ప్రధాన కార్యదర్శి తుమ్మనపల్లి రాంప్రసాద్, మండల ఉపాధ్యక్షుడు ఇల్లందుల రాజు, రాష్ట్ర నాయకులు బెజ్జారపు శ్రీనివాస్, అబ్దుల్ హాఫీజ్, దుర్గం శేఖర్, అంది మారుతి, కొమిరెడ్డి లింగారెడ్డి, కంబ సురేష్, శ్రీధర్, చైతన్య, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

## వర్షకొండలో ఘనంగా జాతీయ బాలికల దినోత్సవం

ఇబ్రహింపట్నం - ప్రభాతవార్త :



మండలంలోని వర్షకొండ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ బాలికల దినోత్స వంను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా బాలికలకు కరాటే విద్యను గ్రామ సర్పంచ్ దొంతుల శ్యామల తుకారాం ప్రారంభించారు. ఈ మేరకు సర ్పంచ్ మాట్లాడుతూ సమా జంలో బాలికలపై జరుగుతున్న భౌతిక దాడులు, అఘాయిత్యాల నుండి కాపాడుకోవడం కోసం కరాటే విద్య ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. హెచ్ఎం గడ్డం శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ సమగ్ర శిక్ష తెలంగాణ ఆధ్వర్యంలో నేటి నుండి నెలరోజుల పాటు ప్రతిరోజు జరిగే శిక్షణను చక్కగా ఉపయోగించుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థినిలకు నృత్య, ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసిల ఫోరం కన్వీనర్ పొనకంటి చిన్నవెంకట్, ఉపసర్పంచ్ లక్ష్మణ్, ఎస్ఎంసి సభ్యులు మీరా గంగాధర్, కరాటే శిక్షకులు అవినాష్, ఉపాధ్యాయులు రాజేందర్, కృష్ణ ప్రసాద్, మురళి, ఇమ్మానుయేల్, ఇబ్రహీం, మమత, పాల్గొన్నారు.

## 317 జీఒను వెంటనే రద్దు చేయాలి

మల్లాపూర్ - ప్రభాతవార్త :

317 జీఒ బాధితుల సంఘం రాష్ట్ర పిలుపు మేరకు అన్ని జిల్లాల ఉపాధ్యాయ సంఘాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుకు 317 జీఒను రద్దు చేసివారి వారి స్థానిక జిల్లాకు ఉపాధ్యాయులను పంపాలనే డిమాండ్ చేస్తూ ఎస్సి, ఎస్టి ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు సునావత్ రాజుకి 317 జీఒ బాధితులు మంగళవారం వినతి పత్రం అందజేశారు. ఇట్టి వినతి పత్రాన్ని జిల్లా అధ్యక్షుడు సునావత్ రాజు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డికి పంపి 317జీఒను రద్దు చేయాలని వారి స్థానిక జిల్లాలకు బదిలీ చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం ఫ్రెండ్లీ ప్రభుత్వం అని నిరూపించుకోవాలని కోరారు. ఈ కార్య క్రమంలో 317 జీఒ బాధితులు సాబాజ్, హుస్సేన్, సునీత, గణేష్, శృతి, తదితరులు పాల్గొన్నారు.

## శివదీక్షా పరులకు అన్నదానం చేసిన ముస్లిం

**-మతసామార్యానికి ప్రతీకగా నిలిచిన అన్నదానం**

మల్లాపూర్ - ప్రభాతవార్త :



మండల కేంద్రంలోని కనక సోమేశ్వర కొండ కింద శివ మండల దీక్షా పరులకు కరీంనగర్‌కు చెందిన ముస్లిం రబియ సుల్తానా-సలీం దంపతుల కూతురు సమీరా మంగళవారం అన్నదానంను నిర్వహించారు. గత కొన్ని సం.లుగా మహా శివరా త్రిని పురస్కరించుకుని శివ దీక్ష స్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వేములవాడలో విధులు నిర్వహి స్తుండగా మహాశివరాత్రి పర్వదినాన తమకు కూతురు సమీరా జన్మించిందని తెలిపారు. కాగా కుల మతాలకు అతీతంగా మతసామారాస్యానికిగా ప్రతీకగా అన్న దానం నిర్వహించిన రబియా-సుల్తానా దంపతులను పలువురు అభినందించారు.

## పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :

రైతులు పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపిపి మారు సాయిరెడ్డి తెలిపారు. మంగళవారం మెట్‌పల్లి మండలంలోని చౌలమద్ది గ్రామంలో ఉచిత పశువైద్య శిబిరాన్ని ఎంపిపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ ప్రభుత్వం పశుసంపద అభివృద్ధికి రైతులకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వినియోగించుకోవాలన్నారు. పశు సంపద అభివృద్ధితో గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లింగారెడ్డి, వైద్య సిబ్బంది, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.

# ఘనంగా మార్కండేయ జయంతి వేడుకలు

మెట్‌పల్లి - ప్రభాతవార్త :

మార్కండేయ జయంతిని పురస్కరించుకుని పట్టణంలోని మార్కండేయ మందిరంలో జయంతి వేడుకలను పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా ఆలయంలో పద్మశాలి సంఘ సభ్యులు ప్రత్యేక పూజలు వేదపండితుల వేదమంత్రో చ్చరణాల మధ్య నిర్వహించారు. భక్తులు రాకతో ఆలయం కిటకిటలాడింది. ఈ కార్యక్రమంలో పద్మశాలీ సేవా సంఘం పట్టణాధ్యక్షుడు ద్యావనపల్లి రాజారాం, ఆడెపు శివాజీ, సంకు ఆనంద్, బేతు భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

**ఇబ్రహింపట్నంలో...**

మార్కండేయ జయంతిని పురస్కరించుకుని మండల కేంద్రంలోని మార్కండేయ మందిరంలో



జయంతి వేడుకలను పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా ఆలయంలో పద్మశాలి సంఘ సభ్యులు ప్రత్యేక పూజలు వేదపండితుల వేదమంత్రోచ్చరణాల మధ్య నిర్వహించారు. పద్మశాలీ సేవా సంఘం మండల అధ్యక్షుడు చాట్ల గణేష్, సంఘఅధ్యక్షుడు బొప్పరాతి రాజేందర్, సంఘ సభ్యులు రాజేంద్రప్రసాద్, బండి సత్యం, ఉడుత రాజు, రంజిత్, దయానంద్, తదితరులు పాల్గొన్నారు.

**మల్లాపూర్‌లో...**

జయంతి వేడుకలను పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా పద్మశాలి సంఘ అధ్యక్షుడు అయ్యోరిదశరథం మార్కండేయుని చిత్రపటానికి పూలమాల వేసి ఉత్సవాలను ప్రారంభించారు. భక్తులు ఆలయానికి విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి1 ఆకుతోట రాజేష్, మాజీ ఎంపిటిసి మొరపు గంగారాజం, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రుద్ర రాంప్రసాద్, క్యాతం సురేష్, గోపిడి శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు చిప్పలక్ష్మణ్, రుద్ర లక్ష్మీరాజం, సాంబారి ప్రభాకర్, సిరిపురం రాజేష్, వినోద్‌కుమార్, చిప్ప చిన్నరాజం, నాగరాజు, లక్ష్మీరాజం, రుద్ర శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

జగిత్యాల వార్త

# నృసింహాలయాన్ని దర్శించుకున్న పవన్ కళ్యాణ్

**హోరెత్తిన అభిమానుల నినాదాలు**

ధర్మపురి, ప్రభాతవార్త : ధర్మపురి శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని జనసేన పార్టీ అధ్యక్షుడు, ప్రముఖ సినీ నటుడు పవన్ కళ్యాణ్ మంగళవారం దర్శించుకున్నారు. పవన్ కళ్యాణ్ దర్శనం కోసం ఒకరోజు ముందస్తుగానే బందోబస్తు ఏర్పాట్లు చేపట్టారు. సాయంత్రం వేళలో పవన్ కళ్యాణ్ దేవాలయానికి చేరుకోగా ఆలయంలో దేవస్థానం అధికారులు అర్చకులు ఆలయంలోనికి ఘన స్వాగతం పలికారు. మధ్యాహ్నం నుండే భక్తులకు ఆలయం లోనికి అనుమతి లేకుండా దారులన్నీ మూసి వేశారు. దేవాలయంలోని ప్రసన్నాంజనేయస్వామి ఆలయంతో పాటు శ్రీ యోగా నరసింహస్వామి ఆలయాన్ని దర్శించుకోగా అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి శేషవస్త్రాన్ని



అందించారు. సుమారు 40 నిమిషాల పాటు దర్శనం, పూజల్లో పాల్గొన్న ఆయన తిరిగి వెళ్లిపోయారు. దేవాలయ ప్రాంగణంలో పవన్ కళ్యాణ్ అభిమానులు, యువకులు సీఎం సీఎం అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో శ్రీనివాస్, దేవస్థానం అభివృద్ధి కమిటీ చైర్మన్ ఇందారపు రామన్న, ధర్మకర్తలు సిబ్బంది పాల్గొన్నారు.

**దర్శనం కోసం భక్తుల నిరీక్షణ......**

సినీ నటుడు పవన్ కళ్యాణ్ దైవ దర్శనం సందర్భంగా ధర్మపురి చేరుకోగా సుమారు నాలుగు గంటల ముందు నుండే సామాన్య భక్తులకు దర్శనం అనుమతి లేకుండా దారులన్నీ నిలిపివేయడంతో సుమారు నాలుగైదు గంటల పాటు సామాన్య భక్తులు దర్శనం కోసం నిరీక్షించారు. పవన్ కళ్యాణ్ సుమారు 6.15 నిమిషాలకు చేరుకొని దైవ దర్శనం అనంతరం తిరిగి 7 గంటలకు వెళ్లిపోయారు. కాగా సుమారు 1-30 నుండే భక్తులకు అనుమతి లేకుండా భారీకేడ్లు ఏర్పాటు చేయడంతో సాధారణ భక్తులు పవన్ కళ్యాణ్ దర్శనం అనంతరం 7-15 నిమిషాలకు స్వామివారిని దర్శించుకున్నారు.

## విన్నర్స్ పాఠశాలలో వసంత పంచమి కరపత్రం ఆవిష్కరణ

రామడుగు ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని విన్నర్స్ ఇంగ్లీష్‌మీడియం ఉన్నత పాఠశాలలో మంగళవారం చొప్పదండిలోని జ్ఞాన సరస్వతి ఆలయ కమిటి ఆధ్వర్యంలో రూపొందించిన వసంత పంచమి కరపత్రాన్ని గ్రామ సర్పంచ్ పంజాల ప్రమీల జగన్‌మోహన్ గౌడ్ దంపతులు ఆవిష్కరించారు. ఈ మేరకు చొప్పదండి పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయంలో ఈ నెల 26న గురువారం వసంత పంచమి సందర్భంగా సామూహిక అక్షరాభ్యాసాలను నిర్వహించేందుకు ఏర్పాట్లను పూర్తి చేశారు. ఈ సందర్భంగా వసంత పంచమి కరపత్రాన్ని ఆవిష్కరించి వారు మాట్లాడుతూ భక్తులు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు. చొప్పదండి పట్టణంలోని నిర్మించిన జ్ఞాన సరస్వతి ఆలయం భక్తులు పాలిట కొంగు బంగారంగా నిలుస్తుందని ఆలయ ప్రధాన అర్చకులు సింహాచలం జగన్‌మోహన్‌స్వామి అన్నారు. ఈకార్యక్రమంలో నిర్వాహకులు పుల్యాల లక్ష్మారెడ్డి, సంబోజి శేఖర్, విన్నర్స్ పాఠశాల ఉపాధ్యాయులు పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

## భక్త మార్కండేయ జయంతి వేడుకలు

రామడుగు ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో శ్రీ భక్త మార్కండేయ జయంతి సందర్భంగా ఆలయంలో స్వామి ఊరేగింపు చేసి అన్నదాన కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు వేముల రాజేశం, ఉపాధ్యక్షులు సామల లక్ష్మయ్య, ప్రధాన కార్యదర్శి బీమనాథుని మునిందర్, సంయుక్త కార్యదర్శి మంచే భూమయ్య, కోశాధికారి చేవుటు భద్రయ్య, దేవాలయ అధ్యక్షులు భీమనాథుని విష్ణు, గౌరవ అధ్యక్షులు ఎలగందుల రాజేశం, భైరి వీరేశం, సంఘ సభ్యులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా భక్త మార్కండేయ జన్మదిన వేడుకలు

ఎలిగేడు,ప్రభాతవార్త :



పద్మశాలి కులస్థులు ఆరాధ్య దైవంగా భావించే భక్త మార్కండేయ జన్మదిన వేడుకలను మంగళవారం జూలపల్లి, ఎలిగేడు మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన పద్మశాలి సంఘం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బొద్దుల లక్ష్మణ్ భక్త మార్కండేయ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం మండల అధ్యక్షుడు దేవస్థానం లక్ష్మీపతి,ప్రధాన కార్యదర్శి హనుమయ్య,గ్రామశాఖ అధ్యక్షుడు అందె రాజయ్య, మెరుగు రమేష్,మెరుగు కనకయ్య,లక్ష్మీలతో పాటు పద్మశాలి కులబాంధవులు పాల్గొన్నారు.

## ఘనంగా మార్కండేయ జయంతి ఉత్సవాలు

బుగ్గారం,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలో మండల పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన మార్కండేయ జయంతి ఉత్సవాలకు ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి హాజరై స్వామి వారిని దర్శించుకున్నారు.అనంతరం పద్మశాలి సంఘం మండల అధ్యక్షుడు బూదారపు పరమేశ్వర్ టి.జీవన్‌రెడ్డి,డీసీసి అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్,మండల కాంగ్రెస్ అధ్యక్షులు సుభాష్‌లను శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నగునూరి నర్సా గౌడ్,రామగౌడ్,నగునూరి వెంకన్న,రాజన్న,గాలిపెల్లి వెంకన్న, బారతపు మహేష్, చారి, సికిరి అంజన్న,నగునూరి నర్సగౌడ్, బీర్‌పూర్ శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## పశువైద్య శిబిరంలో 83 పశువులకు గర్భకోశ వ్యాధి చికిత్సలు

జగిత్యాల,ప్రభాతవార్త :



పశువైద్య శిబిరం చెపులమ్మర్రి గ్రామంలో మంగళవారం ఏర్పాటు చేయడం జరిగింది.83 గేదెలు,ఆవులకు గర్భకోశ వ్యాధి చికిత్సలు,సూది పరీక్షలు,నట్టల మందులు,వివిధ పశు వైద్య సేవలు అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సర్పంచ్ లింగారెడ్డి,ఎంపిపి సాయిరెడ్డి,సింగిల్ విండో చైర్మన్ లింగారెడ్డి,జిల్లా పశువైద్య,పశు సంవర్ధక శాఖ అధికారి డా.గోపాలకృష్ణ మూర్తి,డా.బక్కయ్య,అసిస్టెంట్ డైరెక్టర్,మండల పశువైద్య అధికారి డా.మనీషాపటేల్, డా.నరేష్‌రెడ్డి,డా.అశోక్,సిబ్బంది రమ,మురళి, రవీందర్, ఖాజా,చిరంజన్,రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా మార్కండేయ జయంతి

మల్యాల, ప్రభాత వార్త:

మల్యాల మండలంలోని మల్యాల మార్కండేయ ఆలయ కమిటీ, లంబాడిపల్లి లోని పద్మశాలి సంఘ ఆధ్వర్యంలో మంగళవారం మార్కండేయ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కండేయ స్వామివారికి పద్మశాలి కులస్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు మిట్టపల్లి సుదర్శన్, పద్మశాలి సంఘం అధ్యక్షులు బోడ గోవర్ధన్, మండల శాఖ అధ్యక్షులు ముల్క మల్లయ్య, లంబాడిపల్లి సంఘం నాయకులు పెంట సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద ఆడపిల్లలకు కల్యాణ లక్ష్మి ఒకవరం పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి

ఎలిగేడు,ప్రభాతవార్త :



నిరుపేద ఆడపిల్లల పెళ్లిలకు తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన కళ్యాణ లక్ష్మీ షాదీ ముబారక్ పథకాలు ఒక వరమని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి అన్నారు. మంగళవారం జూలపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో 24 మంది లబ్ధిదారులకు 24 లక్షల 254 రూపాయల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దాసరి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం ఎన్నో పథకాలు అమలు చేస్తుందన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో అమలు చేయని కళ్యాణ్ లక్ష్మీ,షాదీ ముబారక్ పథకాలను ఒక్క తెలంగాణ రాష్ట్ర లోని అమలు చేస్తున్న ఘనత సీఎం కేసీఆర్ దేనని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కూసుమట్ల రమాదేవి,జడ్పిటీసి బొద్దుల లక్ష్మణ్,వైస్ ఎంపీపీ మొగురం రమేష్,సింగిల్ విండో చైర్మన్ వెంకటయ్య, ఏఎంసీ చైర్మన్ చొక్కా రెడ్డి,మండల కో ఆప్షన్ సభ్యుడు లాల్ మోహమ్మద్ పురం మండలాధ్యక్షుడు నర్సింగ యాదవులతో పాటు సర్పంచులు,అధికారులు,టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## వసంత పంచమి కరపత్రం ఆవిష్కరణ

మల్యాల, ప్రభాత వార్త:



ఈనెల 26న గురువారం వసంత పంచమి సందర్భంగా సామూహిక అక్షరాభ్యాసాలు నిర్వహించేందుకు గాను మంగళవారం మల్యాల మండల కేంద్రం లోని మణికంఠ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో చొప్పదండి జ్ఞాన సరస్వతి ఆలయ కమిటి ఆధ్వర్యంలో వసంత పంచమి కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మల్యాల మండలం ట్రస్మా అధ్యక్షులు ప్రతాప్, కిషన్ రావు, ఆలయ అర్చకులు జగన్ మోహన్, నిర్వాహకులు లక్ష్మారెడ్డి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## బాలికల చైల్డ్ లైన్ 1098 ను వినియోగించుకోవాలి

మల్యాల, ప్రభాత వార్త:

మల్యాల మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలలో మంగళవారం బాలికల దినోత్సవం ను నిర్వహించారు. ఈ సందర్భంగా చైల్డ్ లైన్ జిల్లా అధికారి రజిత మాట్లాడుతూ.... బాలికల పట్ల వివక్ష చూపవద్దని ఆడపిల్లలు అన్ని రంగాలలో ముందు ఉండాలని,బాలికల విషయంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన అత్యవసర చైల్డ్ లైన్ నెంబర్ 1098 సద్వినియోగం చేసుకోవాలన్నారు. 18 సంవత్సరాల లోపు బాల బాలికల గురించి ఏర్పాటు చేసిన ఈ ప్రత్యేక చైల్డ్ లైన్ నెంబర్ ద్వారా సహాయం పొందవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో కస్తూర్బా పాఠశాల ప్రత్యేక అధికారి స్రవంతి, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ రాజశ్రీ పాల్గొన్నారు.

# మండల సర్వసభ్య సమావేశం విద్యాశాఖ పై ఆగ్రహం వ్యక్తం చేసిన సర్పంచ్

**ఎలిగేడు,ప్రభాతవార్త :**

ప్రజా సమస్యలను చర్చించి వాటి పరిష్కారానికి తీసుకోవాలసిన చర్యలపై ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించే మండల సర్వసభ్య సమావేశం మంగళవారం జూలపల్లి ఎంపీపీ కూసుమట్ల రమాదేవి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు సర్పంచులు, ఎంపీటీసీలు ప్రజాసమస్యలపై అధికారులను నిలదీశారు. జూలపల్లి జెడ్పిహెచ్ఎస్ పాఠ శాలలో వికలాంగుల ఉన్నారని ఎంఈవో కవితకు సమాచారమిచ్చిన నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని విద్యాశాఖ సిబ్బంది వెలవేల వేతనాలు తీసుకుంటూ తమ విధులను నిర్లక్ష్యం చేస్తున్నారని జూలపల్లి మండల సర్పంచుల పురం అధ్యక్షుడు నర్సింగ్ యాదవ్ ఆగ్రహం వ్యక్తం



చేశారు. గ్రామాల్లో ఉపాధి హామీ పథకం ద్వారా చేపడుతున్న పనుల వివరాలను సిబ్బంది తెలపడం లేదని సర్పంచులు,ఎంపీటీసీలు ఆరోపించారు. ప్రజా సమస్యలు పరిష్కరించవలసిన అధికారులు డ్యూటీలకు వస్తున్నా సమయం గడిచిందా వెళ్లిపోయామా అనే ధోరణిలో విధులు నిర్వహిస్తున్నారని అధికారులపై పలువురు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ కూసుమట్ల రమాదేవి మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు అధికారులు సమన్వయంతో పనిచేసి గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు తమ పనితీరును మెరుగుపరుచుకోవాలని ప్రజల చేత ఎన్నికైన ప్రజాప్రతినిధులు నుండి ఎలాంటి అభ్యంత రాలు లేకుండా చూసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జూలపల్లి జెడ్పిటిసి లక్ష్మణ్, వైస్ ఎంపీపీ మోగురాముల రమేష్, సర్పం చులు బంటి ఎల్లయ్య, ఈర్ల మల్లేశం, తుంటి పద్మ,పద్మ,మహంకాళి తిరుపతి, ఎంపీటీ సీలు దండే వెంకటేశ్వర్లు, శ్రీలత, మమత, ఏపిఎం సుధాకర్,వైద్యాధికారి సంపత్‌రెడ్డి, ఏవో ప్రత్యూషలతో పాటు అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు శిబిరంలో 122 మందికి కంటి పరీక్షలు

**ఎలిగేడు,ప్రభాతవార్త :**

తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన కంటి వెలుగు శిబిరంలో మంగళవారం 122 మందికి కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేశామని ఎలిగేడు వైద్యాధికాని నిస్సి క్రిస్టియనా తెలిపారు. 19 మందికి కళ్ళద్దాలను అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో క్యాంపు వైద్యాధికారి జి.స్వప్న,డాటా ఎంట్రీ ఆపరేటర్ అఖిలతో పాటు ఏఎన్ఎంలు ఆశాలు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే భూమి పూజ

**రామడుగు ప్రభాతవార్త:**



మండలంలోని రంగసాయిపల్లి గ్రామంలో 35 లక్షల రూపాయల విలువ గల పలు అభివృద్ధి పనులకు మంగళవారం చొప్పదండి ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ మాట్లాడుతూ పల్లెల అభివృద్దే ధ్యేయంగా టిఆర్ఎస్ ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గ్రామీణప్రాంతాల్లోని సిసి రోడ్ల నిర్మాణం చేపట్టామని శిథిలావస్థలో ఉన్న గ్రామ పంచాయితీల గ్రామాలకు నూతన గ్రామ పంచాయితీ భవనాలను నిర్మించేందుకు నిధులు మంజూరు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కలిగేటి కవిత సర్పంచ్ సాదు పద్మ మునిందర్ రెడ్డి, ఎంపిటిసి సభ్యురాలు గుర్రం దేవిక రాజశేఖర్, మార్కెట్ కమిటి చైర్మెన్ మామిడి తిరుపతి, సింగిల్ విండో చైర్మెన్ ఇంటెల మురళికృష్ణారెడ్డి, మాజీ ఎంపిపి మార్కొండ కిష్టారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ బాలికల దినోత్సవ వేడుకలు

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త**



పట్టణంలోని వెంకంపేట,సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల బాలికల చిన్నబోనాలలో శనివారం ఘనంగా జాతీయ బాలికల దినోత్సవ వేడుకలను నిర్వహించారు.జిల్లా స్త్రీ శిశు సంక్షేమ వికలాంగుల వయెవృద్దుల సంక్షేమ శాఖ అధ్వర్యంలో నిర్వహించిన జాతీయ బాలికల దినోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథిలు మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ హజరయ్యరు.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ ఆడపిల్లలే సమాజానికి మణిహారాలు అని అన్నారు.తెలంగాణ ప్రభుత్వం బాలకల సంక్షేమ కోసం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని అన్నారు.మహిళల భద్రత కోసం షీటీం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.సఖి సెంటర్లు ద్వారా ప్రత్యేక కౌన్సిలింగ్ సెంటర్లును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఈ కార్యరక్రమంలో డిడబ్ల్యూఓ లక్ష్మారెడ్డి,కౌన్సిలర్ బొల్గం నాగరాజు,కల్లూరి రాజు, కేడిసిసి బ్యాంక్ డైరెక్టర్ కమలాకర్,సిడిపివో అల్యేక పటేల్,తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి విగ్రహ ప్రతిష్టాపన

### -- ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి

**జమ్మికుంట, ప్రభాత వార్త:**



జమ్మికుంట మున్సిపల్ పరిధీలోని ఆబాది జమ్మికుంటలో శ్రీ లక్ష్మిచెన్నకేశవ స్వామి వారి విగ్రహ ప్రతిష్ట, ఆలయం పునర్నిర్మాణం ప్రారంభోత్సవ వేడుకలలో మంగళవారం ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి పాల్గొన్నారు. శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ అర్చకులు ఆలయ అభివృద్ధి కమిటి సభ్యులు ఆయనకు ఘన స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేసి స్వామివారి ఫోటో బహుకరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు, వైస్ చైర్‌పర్సన్ దేశిని స్వప్న కోటి, జమ్మికుంట పిఏసిఎస్ చైర్మన్ పొనగంటి సంపత్, స్థానిక కౌన్సిలర్లు భోగం సుగుణ, దయ్యాల శ్రీనివాస్, కౌన్సిలర్లు ఆలయ కమిటి సభ్యులు పట్టణ ప్రముఖులు, ప్రజలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త**




విద్యార్థలు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ అన్నారు.మాస్టర్ మైండ్ పాఠశాలలో నిర్వహించిన ఇంటర్ స్కూల్ స్పోర్ట్స్ మీట్ కార్యక్రమంని ముఖ్య అతిథిలుగా మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ హజరయ్యరు.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ పిల్లల మానసిక వికాసానికి,శారీర దాడుర్యానికి అటలు అవసరమని అన్నారు.స్పోర్ట్స్ కోటలో జాబ్ వస్తాయని అన్నారు.అటల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ సంగాని రాజు,5వార్డు కౌన్సిలర్ దార్నం ఆరుణ,చేపురి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.




## జ్ఞాన సరస్వతి ఆలయంలో అక్షరాబ్యాసాలు

**చొప్పదండి ప్రభాతవార్త:**

చొప్పదండి పట్టణంలోని అత్యంత ప్రసస్తి కలిగిన జ్ఞాన సరస్వతి ఆలయంలో ఈ నెల 26న వసంత పంచమి సందర్బంగా సామూహిక అక్షరాబ్యాసాలను నిర్వహిస్తున్నామని ఆలయ ప్రధాన అర్చకులు సింహచలం జగన్‌మోహన్‌స్వామి శ్రీ బాష్యం నవ్యకుమార్‌లు ఆలయ కమిటి సభ్యులు తెలిపారు. గురువారం ఉదయం నుండి ఆలయంలో ప్రత్యేక పూజలను నిర్వహిస్తామని తెలిపారు. ఈ అవకాశాన్ని రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చిన భక్తులు వినియోగించుకోవాలని కోరారు. అమ్మవారి మూల నక్షత్రం నాడు అక్షరాబ్యాసాలను నిర్వహిస్తామని తెలిపారు. ఆలయంలో వసంత పంచమి సందర్బంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. సాయంత్రం పల్లకి సేవ ఉంజల్ సేవ ఉంటుందని అన్నారు. భక్తులు అదిక సంఖ్యలో పాల్గోని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని కోరారు.

## సహకార సంఘాన్ని సందర్శించిన వివిధ సహకార సంఘాల అధ్యక్షులు

**చొప్పదండి ప్రభాతవార్త:**



పట్టణంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ చొప్పదండిని జోగులాంబ గద్వాల్, వనపర్తి, రంగారెడ్డి జిల్లాలోని వివిధ సహకార సంఘాల అద్యక్షులు సందర్శించారు. సంఘ అద్యక్షులు వెల్మ మల్లారెడ్డి, సంఘం సిఇఒ కల్లెం తిరుపతిరెడ్డి వారికి స్వాగతం పలికి సంఘ అభివృద్ధిని గురించి రైతులకు చేస్తున్న సేవలు, వ్యవసాయ రుణాలు, గోదాములు నిర్మాణం, వ్యాపార లావాదేవీలు పలు సాంఘిక కార్యక్రమాల గురించి చక్కగా వివరించారు.పిడిసి రిసోర్స్ పర్సన్‌సత్యనారాయణ సంఘం ఎదిగిన తీరు వారు రైతుల కొరకు చెపడుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలు అయిన వడ్ల కొనుగోలు ప్రతి గ్రామానికి ఎరువుల గోదాం, పంట పెట్టుబడికి అదనంగా ఇస్తున్న రుణాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కెడిసిసిబి డిజిఎం టి వెంకటేశ్వరస్వామి, సంఘం డైరెక్టర్ గుర్రం ఆనందరెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

## టీచర్ల ప్రమోషన్లు,బదిలీల షెడ్యూల్ విడుదలపై హర్షం

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త**



టీచర్ల ప్రమోషన్ల బదిలీల,షడ్యూల్‌పై పిఆర్‌టియుఎస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం బదిలల షెడ్యూల్ పై ఉపాధ్యాయిలకు ఇబ్బందులు కల్గకుండా బదిలలు చేపటాలని పిఆర్‌టియుఎస్ జిల్లా అధ్యక్షుడు గన్నమనేని శ్రీనివాస్ రావు అన్నారు.శనివారం సమీకృత కార్యాలయంలో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతిని కలిసి ఇటివల జరిగిన కౌన్సి లింగ్ మాదిరిగా బదిలలు,ప్రమోషన్లు ప్రకియా విజయవంతం చేయాలని తెలిపారు. మన ఊరు మన బడి జిల్లాలో విజయవంతం చేయడం జరిగిందన్నారు.అనంతరం పిఆర్‌టియు టిఎస్ డైరిని అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రదాన కార్యదర్శి కిషన్, మహేష్,సత్తయ్య,శంకర్,కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# కమనీయం... రమణీయం... స్వామి వారి కళ్యాణం

**- విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో ఎమ్మెల్యే ఈటల రాజేందర్**

**- స్వామివారికి ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే ఈటల**



**జమ్మికుంట, ప్రభాత వార్త:** శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి కళ్యాణం కమనీయం, రమణీయంగా, కన్నుల పండుగగా జరిగింది. జమ్మికుంట పట్టణ పరిధిలోని ఆబాది జమ్మికుంటలో పురాతన దేవాలయమైన చెన్నకేశవ స్వామి ఆలయ విధ్వంసం తర్వాత నూతన ఆలయానికి ఆగస్టు 21న భూమి పూజ నిర్వహించి శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి దేవస్థానంలో పునర్ ప్రతిష్ట కార్యక్రమాన్ని ఈ ఆదివారం 22 సోమవారం, మంగళవారం 24 నూతన విగ్రహాలకు పూజా కార్యక్రమాలు నిర్వహించి మంగళవారం ఉదయం విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం, ధ్వజస్థంభ ప్రతిష్ట కార్యక్రమం, గరుడవార్ కార్యక్రమం, హనుమాన్ విగ్రహాల ప్రతిష్ట శ్రీ శ్రీశ్రీ స్వామి బ్రహ్మానంద సరస్వతి శ్రీ మఠం వారి చేతుల మీదుగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారికి మొక్కులు సమర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు, బిజెపి మండల శాఖ అధ్యక్షులు సంపెల్లి సంపత్ రావు, బిజెపి పట్టణ శాఖ అధ్యక్షులు జీడి మల్లేష్, ఆలయ అభివృద్ధి కమిటి సభ్యులు ఆకుల రాజేందర్, ఆలయ అర్చకులు ప్రజా ప్రతినిధులు, నాయకులు వందలాది మంది భక్తులు పాల్గొని స్వామివారి కళ్యాణాన్ని తిలకించారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు భక్తులందరికి ఆలయ అభివృద్ధి కమిటి సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.



# దేశానికే దిక్సూచిగా తెలంగాణను మార్చిన ఘనత సిఎం కేసీఆర్‌దే

**- రాష్ట్ర మంత్రి కొప్పుల ఈశ్వర్ - బిఆర్ఎస్‌లో 800 మంది చేరిక**



**గోదావరిఖని, ప్రభాతవార్త:** దేశానికే దిక్సూచిగా తెలంగాణను మార్చిన ఘనత సిఎం కెసిఆర్‌దేనని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. మంగళవారం గోదావరిఖని పట్టణంలోని టిబిజికెఎస్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి బెంద్రం రాజిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు దాసరి ఆనంద్, నాయకులు మేరుగు చంద్రమౌళితోపాటు 800 మంది బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి మంత్రి కొప్పుల ఈశ్వర్, ఎంపీ బోర్లకుంట వెంకటేష్ నేత, రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడిన ఎనిమిదేళ్లలో ఎన్నో అద్భుతాలు జరిగాయని, ప్రజలకు మౌళిక వసతుల కల్పనతో సకల సౌకర్యాలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కల్పించిందని అన్నారు. బిజెపి పార్టీ కులాలు, మతాల మధ్య చిచ్చు పెడుతూ రెచ్చగొడుతూ రాజకీయాలు చేస్తున్నారని అన్నారు. తెలంగాణను అడ్డుకోవడంలో భాగంగా సింగరేణి బొగ్గు బ్లాక్‌ల ప్రైవేటీకరణకు కేంద్రం పూనుకుందని అన్నారు. ప్రజల బాగోగును కోరుకునే ఏకైక ముఖ్యమంత్రి కెసిఆర్ అని, రానున్న రోజుల్లో సిఎం కెసిఆర్ దేశ రాజకీయాల్లో రాణించాలని ఆకాంక్షించారు. ఎంపీ వెంకటేష్ నేత, ఎమ్మెల్యే కోరుకంటి చందర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజలకు దేవుడు ముఖ్యమంత్రి కెసిఆర్ అని, దేశాన్ని అధోగతి పట్టిస్తుంది కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వమని అన్నారు. తెలంగాణ ప్రజల గుండె బలం సిఎం కెసిఆర్, మంత్రి కెటిఆర్‌లని అన్నారు. ప్రతి ఇంటికి సంక్షేమం, ప్రతి ముఖంలో ఆనందం నింపుతుంది సిఎం కెసిఆర్ అని అన్నారు. రాష్ట్రంలో సంక్షేమ పథకం అందని లేదని అన్నారు. సిఎం కెసిఆర్ దేశ రాజకీయాల్లో రాణించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, డిప్యూటీ మేయర్ నడిపల్లి అభిషేక్ రావు, జడ్పిటిసి ఆముల నారాయణ, రాష్ట్ర నాయకురాలు మూల విజయారెడ్డి, టిబిజికెఎస్ ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ కెంగర్ల మల్లయ్య, నాయకులు పిటి.స్వామి, పాతపల్లి ఎల్లయ్య యాదవ్, తోడేటి శంకర్ గౌడ్, కార్పొరేటర్లు ఇంజపురి పులేందర్, పెంట రాజేష్, కుమ్మరి శ్రీనివాస్, రమణారెడ్డి, దొంత శ్రీనివాస్, కల్వచర్ల క్రిష్ణవేణి భూమయ్య, దాతు శ్రీనివాస్, కవిత సరోజిని, సాగంటి శంకర్, పాముకుంట్ల భాస్కర్, బాలరాజ్‌కుమార్, అయిత శివ కుమార్, నాయకులు అడ్డాల రామస్వామి, మెతుకు దేవరాజ్, నూతి తిరుపతి, అచ్చ వేణు, నారాయణ దాసు మారుతి, పర్లపల్లి రవి, మండల రమేష్ తదితరులున్నారు.



# విద్యార్థులు విద్యతో పాటు సామాజిక అంశాల పట్ల అవగాహన పెంపొందించుకోవాలి

**- జస్టిస్ గుండా చంద్రయ్య**




**వెల్గటూర్,ప్రభాతవార్త :** విద్యార్థులు విద్యతో పాటు సామాజిక అంశాల పట్ల అవగాహన పెంపొందించుకొని నైపుణ్యాలు మెరుగుపరచుకుంటే జీవితంలో ఎక్కడైనా రాణించేందుకు అవకాశం ఉంటుందని,తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ చైర్మన్ జస్టిస్ గుండా చంద్రయ్య సూచించారు.మంగళవారం వెల్గటూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పలు రంగాల్లో రాష్ట్ర జాతీయ స్థాయిలో రాణించిన నిష్ణాతులకు విద్యాశాఖ తరపున ఆత్మీయ సన్మానం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ అధ్యాయనం,అవగాహన,ఆచరణ అనే మూడు అంశాలు విద్యార్థులకు ప్రధానమౌనవని పేర్కొన్నారు. నాగరికంగా, సాంస్కృతికంగా, విద్యాపరంగా అభివృద్ధి చెందిన మనం ఆలోచన మేధాశక్తితో పురోగమించాలని తెలిపారు.ఉత్తేజిత పూరితమైన ఉపన్యాసాల ద్వారా జ్ఞానాన్ని సంపాదించుకొని చైతన్యవంతులై ఉత్తమ పౌరులుగా ఎదగాలని అభిలాషించారు.కృషి పట్టుదల,శ్రద్ధ శక్తులు,జిజ్ఞాస పంటి లక్షణాలు ఉన్న ప్రతి విద్యార్థి ఉన్నత స్థాయికి చేరుకుంటారని ఈ లక్షణాలను ప్రతి ఒక్కరు అలవర్చుకోవాలని తద్వారా ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు.స్వామి వివేకానంద,ఏపిజే అబ్దుల్‌కలాం,మదర్ తెరిసా,డా.బిఆర్ అంబేద్కర్ వంటి వారి జీవితాలను స్ఫూర్తిగా తీసుకుని ఉత్తమంగా ఎదిగేందుకు ప్రణాళిక బద్ధంగా కృషి చేయాలన్నారు.వివిధ రంగాల్లో అవార్డులు,పురస్కారాలు సాధించిన పడకల్ సర్పంచ్ కంది లావణ్య,వ్యాయామ ఉపాధ్యాయులు బుట్ల రాజమల్లయ్య,రెవిన్యూ పరిశీలకురాలు దొంత రాజేశ్వరి,భాషా ఉపాధ్యాయులు డా.ముత్తినేని శ్రీనివాస్‌లను శాలువాలు,మెమోంటోలతో ఘనంగా సత్కరించారు. అనంతరం ముఖ్య అతిథిగా జస్టిస్ చంద్రయ్యను పాఠశాల తరపున సత్కరించారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి బత్తుల భూమయ్య, ఏఎంసి చైర్మన్ పత్తిపాక వెంకటేష్,కొత్తపేట సర్పంచ్ కొమ్ము రాంబాబు, ఇంచార్జీ ప్రధానోపాధ్యాయురాలు పద్మలత,నాయకులు పెద్దూరి భరత్, చల్లూరి రామచందర్‌గౌడ్,కంది విష్ణు,సిఆర్‌పి వైద్య వెంకటేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బద్దిపోచమ్మ ఆలయానికి పోటెత్తిన భక్తులు



**వేములవాడ, ప్రభాతవార్త :** వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి అనుబంధ ఆలయమైన శ్రీ బద్దిపోచమ్మ ఆలయానికి మంగళవారం భక్తులు పోటెత్తారు. అమ్మవారికి బోనాలు సమర్పించేందుకు క్యూలైన్లలో బోనాలు నెత్తిన పెట్టుకొని భక్తులు బారులు తీరారు. అమ్మవారికి నైవేదనయం వండుకొని బోనం నెతినతన పెట్టుకొని ఆటపాటలతో అమ్మవారి ఆలయానికి చేరుకుని భక్తులు బోనాలు సమర్పించుకున్నారు. బద్దిపోచమ్మకు భక్తులు ఒడిబియ్యం, కళ్ళుశాఖ పెట్టి మొక్కులను తీర్చుకున్నారు. భక్తుల రద్దీతో బద్దిపోచమ్మ ఆలయ ప్రాంగణాలు కిటకిటలాడాయి.

# రాజీవ్ రహదారిపై కాంగ్రెస్ ఆందోళన

**- మంత్రి గంగుల కాన్వాయ్ అడ్డగింత**



**తిమ్మాపూర్, ప్రభాత వార్త:** రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ వినియోగదారుల నుంచి దొడ్డిదారిన వసూలు చేస్తున్న కరెంటు బిల్లులను తగ్గించాలని తిమ్మాపూర్ మండలంలో కాంగ్రెస్ శ్రేణులు కదంతొక్కాయి. నుస్తులాపూర్ రాజీవ్ రహదారిపై ధర్నా చేశారు. మంత్రి గంగుల కమలాకర్ కాన్వాయ్‌ని అడ్డుకున్నారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు డా. కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వం పెంచిన కరెంటు (ఏసిడి) చార్జీలు వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. సామాన్య ప్రజలపై భారం మోపుతున్న రాష్ట్ర ప్రభుత్వాన్ని తరిమికొట్టే రోజులు దగ్గరలోనే ఉన్నాయని అన్నారు. ప్రభుత్వం విద్యుత్ సంస్థలకు చెల్లించాల్సిన బకాయిలు చెల్లించకపోవడం వల్ల ఆ భారాన్ని ప్రజలపై మోపడం సరైంది కాదని అన్నారు. ప్రభుత్వం వెంటనే ఏసిడి చార్జీలు తగ్గించే వరకు కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తుందని అన్నారు. ఈ సమయంలో అటుగా వచ్చిన మంత్రి గంగుల కమలాకర్ కాన్వాయ్‌ని అడ్డుకున్నారు. అనంతరం అసిస్టెంట్ డివిజన్ ఇంజనీర్‌కు వినతి పత్రం అందించారు.

# సీవేజ్ ట్రీట్ మెంట్ ప్లాంట్‌కు భూమి పూజ

**- రోడ్డు ప్రారంభోత్సవం - ప్రారంభించిన ఎమ్మెల్యే, డైరెక్టర్లు**

**గోదావరిఖని, ప్రభాతవార్త:** సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని జిడికె 2, 2ఎ గని వద్ద సీవేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ నిర్మాణం కోసం భూమి పూజ, జనగామ, సుందిళ్ల, ముస్త్యాల మీదుగా నిర్మించిన నూతన రోడ్డు ప్రారంభోత్సవం మంగళవారం జరిగింది. ముఖ్య అతిథులుగా రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్, మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, సింగరేణి డైరెక్టర్లు ఎస్.చంద్రశేఖర్, ఎన్.బలరాం ఐఆర్ఎస్, జిఎం కల్వల నారాయణ, టిబిజికెఎస్ జనరల్ సెక్రటరీ మిర్యాల రాజిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ కెంగర్ల మల్లయ్య, ఉపాధ్యక్షులు గండ్ర దామోదర్ రావు చేతుల మీదుగా కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిఎం సివిల్ కార్పొరేట్ సిహెచ్.రమేష్‌బాబు, సిఎంఓఎఐ ప్రెసిడెంట్ పొనగోటి శ్రీనివాస్, అధికారులు రాంమ్మూర్తి, రామక్రిష్ణ, ప్రసాద్, బానోతు సైదులు, సిహెచ్.లక్ష్మినారాయణ, నవీన్, మదన్ మోహన్, చంద్రశేఖర్, ఆంజనేయులు, ప్రభాకర్, అభిలాష్, ఆంజనేయప్రసాద్, రాజం, సలీం, బంగారు సారంగపాణి, శ్రావణ్ తదితరులున్నారు.



# విద్యార్థులకు అండగా మేమేంటాం

**- ప్రభుత్వ జూనియర్ కళాశాలకు సైన్సు పరికరాలు అందజేత**
**- జడ్పీచైర్మన్ పుట్ట మధు**



**మంథని - ప్రభాతవార్త:** మంథని నియోజకవర్గ ంలోని విద్యార్థినీ, విద్యార్థులకు ఉన్నత చదువులుచదువటానికి అవసరమయ్యే విధంగా వారికి అన్నివిధాలుగా సౌకర్యాలు కల్పించటానికి తాము ఎల్లప్పుడు అండగా ఉంటామని జడ్పీ చైర్మన్ పుట్ట మధు అన్నారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు అవసరమయ్యే సైన్సు లాబొరేటరి పరికరాలను మున్సిపాలిటి ఆధ్వర్యంలో రూ.3లక్షలతో ఏర్పాటుచేసిన వాటిని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంథని నియోజకవర్గంలో విద్యావ్యవస్థను మరింత మెరుగుపర్చింది బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలోనే అని ఆయన అన్నారు. గతంలో పాలించిన వారు విద్యావ్యవస్థను గాలికి వదిలేసారి మంథనికి డిగ్రి కళాశాల మంజూరైన 29ఏండ్లను ఎవరో భూమి దానం చేస్తే దానిలో భవనం నిర్మాణం చేసిన ఘనత కాంగ్రెస్ వారిదన్నారు. కళాశాలలను మంజూరు చేయటం కాదు వాటికి మౌళిక వసతులు కల్పించాల్సిన భాధ్యత ప్రజాప్రతినిధులపైన ఉంటుందన్నారు. గత వరదలకు ప్రభుత్వ జూనియర్ కళాశాలలోకి వరదనీరు వచ్చి చేరటంతో సైన్సు పరికరాలు పూర్తిగా పాడైపోయాయని వీటిగురించి ప్రిన్స్‌పాల్ తమ దృష్టికి తీసుకరావటంతోనే మున్సిపల్ నిధులనుండి రూ.3లక్షలు కేటాయించి విద్యార్థులకు ఉన్నత విద్యకు ఏలాంటి ఆటంకం ఎదురుకాకుండా ఉండేందుకు సైన్సు పరికరాలను సమకూర్చటం జరిగిందన్నారు. పట్టణంలో అభివృద్ధి పనులకు మంజూరైన నిదులు విద్యార్థుల భవిష్యత్తుకోసం రూ.3లక్షలు కేటాయించటం పట్ల ఆయన మున్సిపల్ పాలకవర్గాన్ని అభినందించారు. జూనియర్ కళాశాల విద్యార్థుల కోరిక మేరకు కళాశాల విద్యార్థులకు పుట్టలింగమ్మ ట్రస్టు ద్వార మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయటానికి జడ్పీ చైర్మన్ సుముఖత వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ, వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్, కళాశాల ప్రిన్స్‌పాల్ ఉష, సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, ఎంపిపి కొండ శంకర్‌తో పాటు మున్సిపల్ కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

# దళితులను కేవలం ఓట్ల కోసం వాడుకుంటున్న అధికార పార్టీ



**- డబుల్‌బెడ్‌రూం ఇండ్లలో దళితులకు మొండి చెయ్యి**
**- బిజెపి రాష్ట్ర నాయకుడు సునిల్‌రెడ్డి**

**మంథని - ప్రభాతవార్త:** మంథని మున్సిపాలిటిలో నిర్మించిన డబుల్‌బెడ్ ఇండ్ల పంపిణీలో ఒక్క దళితునికి కూడ ఇండ్లు కేటాయించలేదని దళితులను కేవలం అధికార బిఆర్ఎస్ పార్టీ ఓట్ల కోసమే వాడుకుంటుందని బిజెపి రాష్ట్ర నాయకుడు చందుపట్ల సునిల్‌రెడ్డి ఆరోపించారు. మంగళవారం బిజెపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. డబుల్‌బెడ్‌రూం ఇండ్ల పంపిణీలో పూర్తిస్థాయిలో అర్హులకు ఇండ్లు కేటాయించలేదని ఈ పంపిణీలో దళితులకు అన్యాయం జరిగిందన్నారు. ఎంతో మంది అర్హులు ఉన్నను కేవలం 92ఇండ్ల మా త్రమే నిర్మాణం చేయటం ప్రభుత్వ అలసత్వమన్నారు. ఇదే డబుల్‌బెడ్‌రూం ఇండ్ల పంపిణీలో గతంలో పూర్తిగా అనర్హులకు కేటాయిస్తే బిజెపి ఆధ్వర్యంలో ఆందోళన చేసి ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేసి భాదితుల పక్షాన పోరాటం చేయటం జరిగిందన్నారు. గతంలో చందుపట్ల రాంరెడ్డి ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ఇండ్లులేని వారికి ఇళ్లస్థలాలు కేటాయించారన్నారు. కేంద్ర ప్రభుత్వం కేంద్ర అవాస్ యోజన పథకం ద్వార ఇల్లు లేని వారికి ఇంటినిర్మాణం కోసం రూ.3లక్షలు వరకు ఇచ్చే పథకాన్ని తెలంగాణకు రాకుండా ముఖ్యమంత్రి కెసిఆర్ అడ్డుకుంటున్నాడని ఆయన ఆరోపించారు. బిజెపి అధికారంలోకి వస్తే రాష్ట్రంలోని ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. ఈ సమావేశంలో బిజెపి నాయకులు ఎడ్ల సదాశివ్, సబ్బని సంతోష్, ఓబిసి మోర్చ జిల్లా కార్యదర్శి బోయిని నారాయణ, భోగోజు శ్రీనివాస్, నాంపల్లి రమేష్, కోరబోయిన మల్లికార్జున్, పార్వతి విష్ణు, ఒజ్జల మురళి తదితరులు పాల్గొన్నారు.

# అధికార పార్టీ అరాచకాలు సరికాదు

**- ప్రజల పక్షాన పోరాడితే ఇంత దౌర్జన్యమా...?**
**- 58 అంశాల ఎజెండా కేవలం 10 నిముషాల్లో ముగించిన వైనం**
**- జగిత్యాల మున్సిపల్ తీరుపై ప్రతిపక్ష కౌన్సిలర్ల మండిపాటు**
**- అభివృద్ధి,మౌళిక వసతుల కల్పన కోసం పోరాటం ఉధృతం చేస్తాం**
**- హెచ్చరించిన ఇండిపెండెంట్,కాంగ్రెస్ కౌన్సిలర్లు**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త:** ప్రజల పక్షాన పోరాడితే అధికార పార్టీ నేతలు మా గొంతు నొక్కుతూ పోలీస్ కేసులు పెట్టారని జగిత్యాల మున్సిపాలిటీ తీరుపై ప్రతిపక్షం కౌన్సిలర్లు నిరసన వ్యక్తం చేశారు.19 జూన్,2020 నాడు జరిగిన జగిత్యాల మున్సిపల్ సాధారణ సమావేశంలో 58 అంశాలతో కూడిన ఎజెండాను చదవకుండానే మెజార్టీ ఉందని కారణంగా మున్సిపల్ చైర్‌పర్సన్ కేవలం 10 నిమిషాల్లో పాస్ చేయడాన్ని మేము మున్సిపల్ గేట్ లోపల కూర్చుండి నిరసన తెలిపితే మాపై పోలీస్ కేసు పెట్టడం ఎంతవరకు సమంజసమని కాంగ్రెస్ కౌన్సిలర్లు కళ్లపల్లి దుర్గయ్య,నక్క జీవన్ కుమార్, మూలస్తం లలిత,స్వతంత్ర కౌన్సిలర్ హనుమండ్ల జయశ్రీ,నాయకులు గాజుల రాజేందర్,బండ శంకర్,హనుమండ్ల రఘులు పాలకవర్గం తీరుపై మండిపడ్డారు. కేసుల విషయంలో పోలీసులు సమన్లు జారీచేయగా మంగళవారం కౌన్సిలర్లు,నాయకులు కోర్టుకు హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్,బిజెపి,ఇండిపెండెంట్ కౌన్సిలర్లు ప్రాతినిధ్యం వహిస్తున్న వార్డుల అభివృద్ధికి నిధులు కేటాయించకుండా కేవలం అధికార పార్టీ కౌన్సిలర్ వార్డులకే నిధులు కేటాయించుకున్నారని ఇదేమిటని నిలదీసిన పట్టించుకోలేదని వాపోయారు.ఎజెండాలోని 58 అంశాల్లో పెండింగ్ బిల్లులు,అవినీతికి పాల్పడ్డ బిల్లులు మాత్రమే పొందుపర్చి సమావేశంలో పూర్తి స్థాయిలో చర్చించకుండానే పది నిమిషాల వ్యవధిలో పాస్ చేయడం పట్ల నిరసన వ్యక్తం చేస్తున్న మాకు సంఘీభావంగా స్వతంత్ర కౌన్సిలర్ జయశ్రీ,బిజెపి కౌన్సిలర్ కృష్ణహరి,కాంగ్రెస్ నాయకులు మన్సూర్,గాజుల రాజేందర్,బండ శంకర్,హనుమండ్ల రఘులు నిరసన తెలుపగా అధికార పార్టీ కౌన్సిలర్లు మమ్ముల్ని బయటకు పోనివ్వకుండా అడ్డుకుని పోలీసులకు పిర్యాదు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.పోలీసులు సైతం ఎటువంటి విచారణ చేయకుండానే కేసులు పెట్టారని వాపోయారు.ప్రజాప్రతినిధులమైన మాకు ప్రజల పక్షాన పోరాడిన మా గొంతు నొక్కుతూ పోలీసులు కేసులు పెట్టి భయభ్రాంతులకు గురిచేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు.ప్రజలకు మౌళిక వసతుల కల్పన, అభివృద్ధి కోసం పోరాటం ఉధృతం చేస్తామని చెప్పారు.

## 7వ రోజుకు చేరుకున్న గడపగడపకు కాంగ్రెస్ పార్టీ

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** పెద్దపల్లి పట్టణంలో గడప గడప కాంగ్రెస్ పార్టీ 7వ రోజు మంగళవారం కొనసాగింది. పట్టణ కేంద్రంలోని 25, 26వ వార్డుల్లోని ఉదయ్ నగర్ ప్రాంతంలో పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే, టిపిసిసి ఉపాధ్యక్షులు చింతకుంట విజయరమణా రావు ఇంటింటికి వెళ్లి ప్రజలతో మాట్లాడుతూ వారి నుంచి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం కెసిఆర్ ఎన్నో హామీలు ఇచ్చి వాటిని నెరవేర్చకుండా ప్రజలను మోసం చేశారని, ఇక కేంద్రంలోని మోడి సర్కారు పూర్తి ప్రజా వ్యతిరేక పాలన కొనసాగిస్తుందని అన్నారు. కాంగ్రెస్ దేశ హితం కోరుకునే పార్టీ అని, రానున్న రోజుల్లో రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ దేశంలో, రాష్ట్రంలో అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. కార్యక్రమంలో నాయకులు ఈర్ల స్వరూప, బొంకూరి అవినాష్, బొంకూరి నర్సయ్య, నూగిళ్ల మల్లయ్య, బూతగడ్డ సంపత్, భూషనవేన సురేష్ గౌడ్, తాడూరి శ్రీమాన్, నెత్తెట్ల కుమార్, తూముల సుభాష్, బొడ్డుపల్లి శ్రీనివాస్ తదితరులున్నారు.



## తెలంగాణ సమస్యలపై అధ్యయనం చేసిన తర్వాత నిర్ణయం

**- బిజెపితో నాకు దోస్తీయే - 7 నుండి 14 చోట్ల తెలంగాణలో పోటీ చేస్తాం**
**- జనసేన అధినేత పవన్ కళ్యాణ్**



**కొడిమ్యాల,ప్రభాతవార్త :** తెలంగాణ సమస్యలపై అధ్యయనం చేసిన తర్వాత నిర్ణయం తీసుకుంటానని,తెలంగాణలో 7 నుండి 14 చోట్ల పోటీ చేస్తామని జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ అన్నారు.మంగళవారం ప్రచార రథం వారాహి పూజ కోసం కొండగట్టు పుణ్య క్షేత్రానికి వచ్చారు.ఈ సందర్భంగా పవన్‌కళ్యాణ్ మాట్లాడుతూ బిజెపితో నేను ఎప్పుడూ దోస్తీనే అని,బిఆర్ఎస్ పార్టీని ఆహ్వానిస్తున్నామని, సింగరేణి పలుప్రాంతాల సమస్యలపై అవగాహన ఉన్నదని అన్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో సమస్యలపై వేరు వేరు అంశాలుగా చూడాలని, ఆంధ్రప్రదేశ్ జివో నెంబర్ 1 తేవాల్సిన అవసరం ఏముందని అన్నారు.రాజకీయ కారణాలతోనే ఏపిలో వారాహికి అనుమతి ఇవ్వలేదని,తప్పకుండా తెలంగాణలో పర్యటిస్తామని, తెలంగాణలో పార్టీని బలోపేతం చేస్తామని, గతంలో వచ్చినప్పుడు నాకు కరెంట్ షాక్ తగిలి మళ్లీ పునర్జన్మ పొందానని,అందుకే కొండగట్టు అంజన్న పుణ్యక్షేత్రంపై నమ్మకం ఏర్పడిందని, కొందరు యువత పోలీస్ నియామకాల్లో లాంగ్ జంప్‌పై కొన్ని నిబంధనలు తీసుకువచ్చిందని,వీటిపై తెలంగాణ ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానని అన్నారు.తెలంగాణలో అశేష అభిమానులున్నారని, కొత్త కొత్త నాయకులను ఆహ్వానిస్తామని అన్నారు.ఆయన వెంట తెలంగాణ రాష్ట్ర ఇంచార్జీ నేమూరి శంకర్‌గౌడ్, యువజన విభాగం అధ్యక్షుడు సంపత్ నాయక్, పలువురు నాయకులు ఉన్నారు.

# పవన్ కళ్యాణ్‌కు ఘన స్వాగతం

**- సెల్ఫీల కోసం పోటీపడ్డ అభిమానులు - గట్టి పోలీస్ బందో బస్తు ఏర్పాటు**



**కొడిమ్యాల,ప్రభాతవార్త :** పవన్ కళ్యాణ్ కొండగట్టు పుణ్యక్షేత్రానికి రావడంతో నాచుపల్లి బృందావనం రిసార్ట్ వద్ద అభిమానులు ఆయనకు ఘన స్వాగతం పలికారు.పెద్ద ఎత్తున అభిమానులు అక్కడికి చేరుకుని ఆయన గురించి ఎదురుచూసారు.నాచుపల్లి శివారుకు చేరుకోగానే పవన్ సిఎం సిఎం అంటూ నినాదాలు చేశారు. జనసేన జెండాలతో స్వాగతం పలికారు.నేరుగా కొండగట్టుకు వెళ్లి వారాహి వాహనానికి పూజ చేసిన తరువాత మళ్లీ బృందావనం రిసార్ట్‌కు రావడంతో అభిమానులు ఆయనను చూడడానికి, సెల్ఫీల కోసం ఎగబడ్డారు.కాగా జిల్లా పోలీసులు పవన్ కళ్యాణ్ కొండగట్టు పర్యటనకు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.జగిత్యాల డిఎస్పీ ప్రకాష్, సిఐలు కిషోర్, రమణమూర్తి, ఎస్సై వెంకటరావు, చిరంజీవి, సరిత, అదనపు సిబ్బంది ఎప్పటికప్పుడు భద్రత ఏర్పాట్లను పర్యవేక్షించారు.

# అప్రమత్తతతోనే ప్రమాదాల నివారణ

**- ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఉప రవాణా కమీషనర్ మామిండ్ల చంద్రశేఖర్ గౌడ్**

**తిమ్మాపూర్, ప్రభాత వార్త:** డ్రైవర్లు వాహనాలు నడిపేటప్పుడు అప్రమత్తతో ఉండాల్సిన అవసరం ఉందని, అప్పుడే రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఉప రవాణా కమీషనర్ మామిండ్ల చంద్రశేఖర్ గౌడ్ తెలిపారు. మంగళవారం కరీంనగర్ జిల్లా ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటి ఆధ్వర్యంలో డ్రైవర్స్ డే సందర్భంగా " డ్రైవర్లు - రహదారి భద్రత " పై నిర్వహించిన సదస్సుకు ముఖ్య అతిధిగా విచ్చేసిన చంద్రశేఖర్ గౌడ్ మాట్లాడుతూ.... ఏటా మానవ తప్పిదాల వల్ల 80 శాతం రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, 1 లక్ష 80వేలకు పైబడి ఏటా దేశవ్యాప్తంగా మరణిస్తున్నారని కావున రోడ్డు ప్రమాదాలను నివారించాల్సిన బాధ్యత మనమందరిపై ఉందని తెలిపారు. ప్రయాణీకులను క్షేమంగా గమ్యస్థానానికి చేర్చాల్సిన బాధ్యత డ్రైవర్లదేనని అందుకు డ్రైవర్లు ఏకాగ్రతతో జాగ్రత్తగా, పరిమిత వేగంతో వాహనాన్ని నడపాలని కోరారు. ప్రతి ఒక్క డ్రైవర్ డ్రైవింగ్ లైసెన్స్‌తో పాటు సంబంధిత వాహన పత్రాలు కలిగి ఉండాలని తెలిపారు. రోడ్డు ప్రమాదంలో డ్రైవర్ మరణిస్తే 5 లక్షల ప్రమాద భీమా సౌకర్యం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డ్రైవర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పున్నం రవి, సిఐటియు జిల్లా కార్యదర్శి ఎడ్ల రమేష్, బొమ్మకల్ సర్పంచ్ శ్రీనివాస్, ఆరిఫ్, ప్రసాద్, రాజేశం, కరుణాకర్, డ్రైవర్లు పాల్గొన్నారు.

# జోగాపూర్ హత్య కేసులో నలుగురు నిందితుల అరెస్ట్

**- డిఎస్పీ నాగేంద్రచారి**

**చందుర్తి, ప్రభాతవార్త :** చందుర్తి మండలం జోగాపూర్ గ్రామంలో ఐదు రోజుల క్రితం సంచలనం రేకెత్తించిన రౌడీషీటర్ గొల్లపెల్లి శంకర్‌గౌడ్ హత్య కేసులో నలుగురిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు వేములవాడ డిఎస్పీ నాగేంద్రచారి తెలిపారు. మంగళ వారం చందుర్తి సర్కిల్ కార్యాల యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు. గత ఏడాది డిసెంబర్ 27న చందుర్తి మండలం జోగాపూర్‌లో గొల్లపల్లి లింగవ్వ అనే మహిళ హత్యకు గురై ంది. లింగవ్వ హత్యకు జోగా పూర్‌కు చెందిన గొల్లపల్లి శంకర్ కారణమనే అనుమానం. అలాగే ఇరువురి కుటుంబాల మధనయ భూతగాదాల కారణంగా లింగవ్వ కుమారుడు మధుసాగర్ తన బావ బోనాల మహేష్, అనుచరులు మహేందర్, రాకేష్‌లతో కలిసి కుట్రపన్ని ఈ నెల 21న జోగాపూర్ లోని ఆర్టీసీ ప్రయాణ ప్రాంగణం సమీపంలో హత్య చేసినట్లు తెలిపారు. ఈ నెల 21న మృతుడు శంకర్ తన కూతురు అర్చనను తీసుకుని ఓ కిరాణ దుకాణంలోకి వచ్చి తిరిగి వెళ్లే సమయంలో రాత్రి 7 గంటల సమయంలో కత్తితో విచక్షణారహితంగా నరికి చంపాద న్నారు. పరారీలో ఉన్న నలుగురు నిందితుల్లో మధుసాగర్, మహేష్‌ను సోమవారం, మహేందర్‌ను 24న(మంగళవారం ఉదయం) పట్టుకున్నామన్నారు. అనంతరం నలుగురు నిందితులను రిమాండ్‌కు తరలించామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చందుర్తి సీఐ కిరణ్ కుమార్, ఎస్ఐ రమేష్ పాల్గొన్నారు. ఏది ఏమైనా జోగాపూర్‌లో సంచలనం సృష్టించిన హత్య మిస్టరీ వీడింది.




# పదవీ బాధ్యతలు స్వీకరించిన సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి

**- గ్రామ సంఘం అధ్యక్షుడి నుండి మొదలై సెస్ డైరెక్టర్‌గా అంజిరెడ్డి**



**ముస్తాబాద్, ప్రభాతవార్త :** మోర్రాయిపల్లె గ్రామ రెడ్డి సంఘం అధ్యక్షుడిగా మొదలైన సందుపట్ల అంజిరెడ్డి ప్రజాసేవా ప్రస్థానం సింగిల్విండో డైరెక్టర్ గాను మోర్రాయిపల్లె గ్రామ సర్పంచ్‌గా అంజిరెడ్డి సతీమణి సందుపట్ల పద్మను ప్రజలు గెలిపించగా, అంజిరెడ్డి ప్రజాసేవలో ముందుండి తనదైన శైలిలోన నరవజల మనస్సుల్లో చెరగని ముద్ర వేసుకున్నారు. సుమారు పది సంవత్సరాలుగా ముస్తాబాద్ మండల రెడ్డి సంఘం అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. మండల ప్రజలకు సుపరిచితుడైన అంజిరెడ్డి వ్యవసాయ కుటుంబంలో పుట్టి పెరిగి అన్ని కష్టసుఖాలు తెలిసిన వాడిగా ప్రజలు గుర్తించారు. అతను కూడా ప్రజలతో మమేకమై వారి కష్టసుఖాల్లో తోడుగా నిలవడం అతను ఏ హోదాలో ఉన్నా ఆ పదవికే వన్నె తెచ్చే విధంగా పనిచేసి ప్రజల మన్ననలు పొందడంతో ప్రస్తుతం సెస్ డైరెక్టర్‌గా సునాయాసంగా గెలుపొందారని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

**ఈ విజయం బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల, ప్రజల విజయం...**

పదవీ బాధ్యతలు స్వీకరించిన అంజిరెడ్డి మాట్లాడుతూ ఈ విజయం బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల, ప్రజల విజయమని అన్నారు. నాపై నమ్మకంతో నన్ను గుర్తించిన మంత్రి కేటీఆర్‌కు నా గెలుపుకోసం అహర్నిశలు కష్టపడ్డ నా బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులకు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీపీ జనగామ శరత్‌రావు, జడ్పీటీసీ గుండం నర్సయ్య, కల్వకుంట్ల గోపాల్‌రావు, సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, రజక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అక్కరాజు శ్రీనివాస్, మాజీ సెస్ డైరెక్టర్ విజయరామారావుతో పాటు ప్రజలకు కార్యకర్తలకు ప్రతీ ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

# ఘనంగా మార్కండేయ జయంతి ఉత్సవాలు

**రుద్రంగి, ప్రభాతవార్త :** రుద్రంగి మండల కేంద్రంలోని మార్కండేయ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో పద్మశాలి కులబాంధ వులు మార్కండేయ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహి ంచారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేసి భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మహిళ లకు పసుపు, కుంకుమ కార్యక్రమ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్స రం జయంతి రోజున పద్మశాలి కులబంధువులకు అన్నదాన కార్య క్రమం మరియు వచేసచ మహిళా భక్తులకు పసుపు, కుంకుమ కార్య క్రమం నిర్వహిస్తున్నామని తెలి పారు. ఈ సందర్భంగా స్థానిక జడ్పీటిసి గట్ల మీనయ్య, సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం తదిత రులు ప్రత్యేక పూజలు నిర్వహి ంచారు. ఈ కార్యక్రమంలో అధ్య క్షుడు పులి రాజేష్, ఉపాధ్యక్షుడు కొండ సత్తయ్య, కార్యదర్శి ఎలిగేటి ప్రదీప్, కోశాధికారి బాసని ఓం ప్రకాష్, దేవాలయ కమిటీ అధ్యక్షుడు మంచి రమేష్, కార్యదర్శి కోశాధికారి బింగి గణేష్, పద్మశాలి సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.



# నాలుగు గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి ప్రొసీడింగ్ అందజేత

**రుద్రంగి, ప్రభాతవార్త :** రుద్రంగి మండలం మానాల గ్రామంలో నూతనంగా ఏర్పడిన గిరిజన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి ప్రొసీడింగ్‌లను మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి మంజూరు చేసినట్లు బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు దెగావత్ తిరుపతి మంగళవారం తెలిపారు. గతంలో నాలుగు బిల్డింగ్‌లు మంజూరు కాగా ఒక్కో భవనానికి 20 లక్షల చొప్పున చింతామణి తండా, గైదిగుట్ట, వీరునితండా, సర్పంచ్ తండా 4 గ్రామాలకు కలిపి మొత్తం 80 లక్షలకు ప్రొసీడింగ్ అందించినట్లు తెలిపారు. దీంతో 8 గ్రామపంచాయతీలకు భవనాలు మంజూరు చేయడం పట్ల మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డికి ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ప్రజలు ధన్యవాదాలు తెలిపారు.

# బండపల్లిలో ప్రారంభమైన రేణుక ఎల్లమ్మ సిద్ధోగం

**చందుర్తి, ప్రభాతవార్త :**



చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో శ్రీరేణుక ఎల్లమ్మ సిద్ధోగం కార్యక్రమం మంగళవారం ఘనంగా ప్రారంభమైంది. ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి జరిగే సిద్ధోగం కార్యక్రమంలో భాగంగా అమ్మవారిని గడపావనంతో డప్పు చప్పుళ్లతో గ్రామంలో ఊరేగించారు. ఈ నెల 29 నుండి మూడు రోజుల పాటు సిద్ధోగం ఘనంగా జరగనుంది. సిద్ధోగం కార్యక్రమంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు కొండ లక్ష్మణ్‌గౌడ్, కాసారపు గంగాధర్‌గౌడ్, బుర్ర వెంకటగౌడ్, రవీందర్‌గౌడ్, రామస్వామిగౌడ్, శంకర్‌గౌడ్, పల్లి మల్లేశం, తాళ్లపల్లి కాశీనాథం, కొండ సత్తయ్య, కాసారపు రాములు, గౌతమ్, శ్రావణ్, పల్లి రాజు, ప్రశాంత్, పల్లి రాములు, బొడిగె కాశీనాథం, విక్రుతి ఎల్లయ్య, కొండ రాములు, కాసారపు లక్ష్మీరాజం, పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

# కిశోర బాలికలకు అవగాహన సదస్సు



**చందుర్తి, ప్రభాతవార్త :** జాతీయ బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకుని చందుర్తి మండల కేంద్రంలో కస్తూర్బా పాఠశాలలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో మంగళవారం బాలికలకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్‌వైజర్ శంకరమ్మ మాట్లాడుతూ బాలికలు తమ వ్యక్తిగత కోసం అన్ని జాగ్రత్తలు తీసుకొని ముందుకు వెళ్లాలన్నారు. బాలికలకు ఏమైనా ఇబ్బందులు తలెత్తితే టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేయాలని కోరారు. సందర్భంగా బాలికలకు బేటీ పడావో బేటీ బచావో అనే కార్యక్రమంపై వ్యాసరచన నిర్వహించారు. అలాగే క్రీడా పోటీలను కూడా నిర్వహించారు. అనంతరం విజేతలకు ఎంపీపీ బైరగోని లావణ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్, సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాసరావు చేతుల మీదుగా బహుమతులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ ఉపాధ్యాయులు రాజురి భూజ్యోతి, మంజుల, అనసూర్య, కస్తూర్బా పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ ఆధ్వర్యంలో జాతీయ బాలికా దినోత్సవం



**వేములవాడ, ప్రభాతవార్త :** వేములవాడ గ్రామీణ మండలం లింగంపల్లి, చెక్కపల్లి గ్రామాల్లో మంగళవారం అంగన్వాడీ టీచర్స్ ఆధ్వర్యంలో జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా భారీ ర్యాలీ నిర్వహించారు. సమాజంలో బాలికల సంరక్షణ, హక్కులు, ఆరోగ్యం, విద్య, సామాజిక ఎదుగుదల మొదలైన అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ వాణిశ్రీ అంజలి, పద్మ, విజయ, సులోచన, హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు అపర్ణ, నీరజ, టీచర్స్ పద్మ, శైలావతి, జాకీర్, శ్రీనివాస్, రాజు, శ్రీధర్, బాలికలు ఉన్నారు.

# కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తేవాలి

## -- కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీల ఇంచార్జీ పద్మాకర్ రెడ్డి

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:

కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కష్టపడి పనిచేసి కాంగ్రెస్ పార్టీకి పూర్వవైభవం తేవాలని కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీల ఇంచార్జీ పద్మాకర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా జమ్మికుంట మండలం లోని పలు గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో గ్రామ కమిటీలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... ప్రతి కాంగ్రెస్ కార్యకర్త సైనికునిలా పనిచేసి కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి పాటుపడాలని కోరారు. రాష్ట్రంలో పార్టీని



అధికారంలోకి తీసుకురావడానికి ప్రతి ఒక్క కార్యకర్త అహర్నిశలు కృషి చేయాలని తెలిపారు. జమ్మికుంట మండలంలోని పలు గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీల ఇంచార్జీ పద్మాకర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీలను ఎన్నుకున్నారు. అంకుశాపూర్ గ్రామ కమిటి అధ్యక్షుడిగా కడిఎంకొండ తిరుపతి రెడ్డి, వెంకటేశ్వరపల్లి అధ్యక్షుడిగా బోయిన అంకుస్, నాగారం అధ్య క్షుడిగా బుర్ర కుమార్, నగరం అధ్యక్షుడిగా ఊర సంపత్ రావును ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గూడెపు సారంగపాణి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పుల్లూరి సదానందం, జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సాయిని రవి, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రెస్‌క్లబ్ కార్యవర్గాన్ని ఘనంగా సన్మానించిన ముత్తారం ప్రెస్‌క్లబ్ కార్యవర్గం

ముత్తారం, ప్రభాతవార్త.



మూడవసారి ఏకగ్రీవంగా ఎన్నికైన మంథని ప్రెస్‌క్లబ్ కార్యవర్గాన్ని ముత్తారం ప్రెస్‌క్లబ్ కార్యవర్గం మంగళవారం ఘనంగా సన్మానించింది. మంథని ప్రెస్‌క్లబ్ అధ్యక్షులుగా ఎన్నికైన అంకరి కుమార్‌తోపాటు ప్రధాన కార్యదర్శి పోతరాజు సమ్మయ్య, ఉపాధ్యక్షులు మహావాది సతీష్, సహాయ కార్యదర్శి బర్ల సంపత్, కోశాధికారి తగరం రాజుతోపాటు ఇటీవల ఐజెయు జాతీయ కౌన్సెల్ సభ్యునిగా నియమితులైన అంకరి ప్రకాష్‌ను మంథని ప్రెస్‌క్లబ్‌లో సోమవారం రాత్రి ముత్తారం ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో శాలువాలతో సత్కరించి, పూలమాలలు వేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముత్తారం ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు కోడారి మల్లేష్ యాదవ్, ప్రధాన కార్యదర్శి అక్కల నారాయణ, గౌరవ అధ్యక్షులు ఏలువాక కుమారస్వామి, సభ్యులు కాసు తిరుపతి తదితరులున్నారు.

## పద్మశాలీయులు సామాజికంగా, రాజకీయంగా ఎదగాలి

### - పద్మశాలీ సంఘం జిల్లా అధ్యక్షులు వేముల రామ్మూర్తి

ముత్తారం, ప్రభాతవార్త.



పద్మశాలీయులు సామాజికంగా, రాజకీయంగా ఎదగాలని పద్మశాలీ సంఘం జిల్లా అధ్యక్షులు వేముల రామ్మూర్తి అన్నారు.మంగళవారం ముత్తారం మండల కేంద్రంలో పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో శ్రీ భక్త మార్కండేయుని జయంతి వేడుకలను ఘనంగా చేపట్టారు. ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు వేమూల రామ్మూర్తి పాల్గొని శ్రీ భక్త మార్కండేయుని చిత్ర పటానికి పూలమాలలు వేశారు. అనంతరం ముత్తారం పద్మశాలీ సంఘం కార్యవర్గంచే ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పద్మశాలీల సమస్యలు పరిష్కరించుకునేందుకు ఐక్యంగా ముందుకు సాగాలని అన్నారు. అనంతరం శ్రీ భక్త మార్కండేయ చరిత్రను ముత్తారం మాజీ సర్పంచ్‌లు తాటిపాముల వకులారాణి శంకర్ వివరించారు. పద్మశాలీ సంఘం ముత్తారం గ్రామ శాఖ అధ్యక్షులు గూట్ల రవీందర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అయిల రమేష్, ఉపాధ్యక్షులు కొలిపాక సత్తయ్య, వైస్ ఎంపిపి రవీందర్ రావు, ముత్తారం మాజీ సర్పంచ్ తాటిపాముల వకులా రాణి శంకర్, జిల్లా కార్యవర్గ సభ్యులు గూట్ల రమేష్, బండారి సదానందం, చిందం సదానందం, నాయకులు దురిశెట్టి కుమార్, పెండం గణేష్, కుడికాల కుమార్, మచ్చ శేఖర్, సంపత్, పరికిపండ్ల కోటేష్, రమేష్, దేవుళ్లపల్లి రాజేశ్వరీ, సుగుణ, రాజేశ్వరీ తదితరులున్నారు.

## ఐక్యతతో పద్మశాలీల సత్తా చాటుదాం

పెద్దపల్లి, ప్రభాతవార్త.



ఐక్యతతో పద్మశాలీల సత్తా చాటుదాం అని జూలపల్లి జడ్పీటిసి, పద్మశాలి సంఘం రాష్ట్ర నాయకులు బొద్దుల లక్ష్మణ్, సంఘం జిల్లా అధ్యక్షులు వేముల రాంమ్మూర్తి పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలో మంగళవారం మార్కండేయ జనయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మార్కండేయునికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా పద్మశాలీలు ఎదగాలని ఆకాంక్షించారు. పద్మశాలీల హక్కుల సాధనకు కలిసికట్టుగా రాజకీయ పార్టీలకు అతీతంగా ముందుకు సాగాల్సి న అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షులు చిప్ప భాస్కర్, జిల్లా కార్యదర్శి ఐల రమేష్, అడిచర్ల స్వతంత్ర కుమార్, సాయిరి మహేందర్, పోతని పురుషోత్తం, బూర్ల ధనుంజయ్, దాసరి హనుమయ్య, కోమటిపల్లి సదానందం, బిసి సంఘాల నాయకులు శ్రీమాన్, బొడ్డుపల్లి శ్రీనివాస్, బండారి సునీల్ గౌడ్, బూషణవేన సురేష్ గౌడ్, బూతగడ్డ సంపత్, దొడ్డుపల్లి జగదీష్ తదితరులున్నారు.

## కార్మికుల వెన్నంటే ఉండే ఏకైక యూనియన్ బిఎంఎస్

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణి కార్మికుల వెన్నంటే ఉండే ఏకైక యూనియన్ బిఎంఎస్ అని సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య అన్నారు. సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని జిడికె 2ఎ గనిపై యూనియన్ గేట్ మీటింగ్ మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బొగ్గు గని కార్మికుల జెబిసిసిఐ 11వ వేతన ఒప్పందం మినిమం గ్యారెంటెడ్ బెనిఫిట్ 19శాతం సాధించటం చారిత్ర్మాతకమైన ఒప్పందమని అన్నారు. ఈ ఒప్పందంలో బిఎంఎస్ పెద్దన్న పాత్ర పోషించిందని అన్నారు. రానున్న రోజుల్లో కార్మికులకు బిఎంఎస్ మరిన్ని హక్కులను సాధించడంలో కీలక పాత్ర పోషిస్తుందని, కార్మికులు బిఎంఎస్‌ను మరింత ఆదరించాలని కోరారు. సమావేశంలో నాయకులు ఆకుల హరిణ్, సాయవేణి సతీష్, వై.సారంగ పాణి, మాదారి రవీందర్, మంచినీళ్ల స్వామి, సంగాని సాంబయ్య, బోడకుంట రాజేశం, భీమునిపల్లి నారాయణ, ఆరెల్లి శ్రీకాంత్, వై.కోటయ్య, గుండ బోయిన భూమయ్య, పోతరబోయిన విజయ్ కుమార్ తదితరులున్నారు.




## కేటీఆర్ బహిరంగ సభ ప్రాంగణం పరిశీలించిన ఎమ్మెల్సీ

### -- ఈనెల 31న కేటీఆర్ బహిరంగ సభను విజయవంతం చేయాలి

### -- ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి

జమ్మికుంట, ప్రభాత వార్త:



ఈనెల 31న జమ్మికుంటలో నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభకు ఐటి, పురపాలక శాఖ మంత్రి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ముఖ్య అతిథిగా హాజరవుతున్నారని ఈ బహిరంగ సభను ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి పిలుపునిచ్చారు. సభ ఏర్పాట్ల సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో సభా ప్రాంగణాన్ని ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి, సిపి సత్యనారాయణతో కలిసి పరిశీలించారు. సభాస్థలి ఏర్పాట్లపై సలహాలు, సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సి పల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు, వైస్ చైర్‌పర్సన్ దేశిని స్వప్న కోటి, జమ్మికుంట పిఏసిఎస్ చైర్మన్ పొనగంటి సంపత్, ఏసిపి వెంకట్ రెడ్డి, మున్సి పల్ కౌన్సి లర్లు, ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్కూల్ బెల్ట్స్, టైల పంపిణీ

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పెద్దపల్లి లయన్స్ క్లబ్ ఎలైట్ ఆధ్వర్యంలో మేకల రాజేశ్వరీ శ్రీనివాస్ సహాకారంతో భోజన్న పేట ఎంపి యుపిఎస్ విద్యార్థులకు స్కూల్ బెల్ట్‌లు, బ్యాడ్జీలు, టైలను పంపిణీ చేశారు. క్లబ్ ప్రెసిడెంట్ వేల్పూరి సంపత్ రావు ఈ సందర్భంగా మాట్లాడుతూ లయన్ మేకల శ్రీనివాస్ ఆర్థిక సహాయంతో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, ఈ సందర్భంగా క్లబ్ తరుపున వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాబోయే రోజుల్లో ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టాలని శ్రీనివాస్‌ను కోరారు. కార్యక్రమంలో హెచ్ఎం శోభారాణి, సర్పంచ్ మేకల మల్లేష్ యాదవ్, ఎంపిటిసి రాజేశ్వరీ శ్రీనివాస్, జెడ్‌సి కంకటి శ్రీనివాస్, లయన్ సయ్యద్ అతీఫ్, పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు శంకర్, మునీందర్, సిహెచ్.గీతారాణి, జ్యోతి, గీతారాణి, శివ విద్యార్థులు పాల్గొన్నారు.

## సెల్ఫ్‌డిఫెన్స్‌కై బాలికలకు కరాటేలో శిక్షణ ప్రారంభం

ముత్తారం, ప్రభాతవార్త.

బాలికలకు సెల్ఫ్ డిఫెన్స్‌లో భాగంగా కరాటే శిక్షణను ముత్తారం మండలంలోని పలు పాఠశాలల్లో సోమవారం ప్రారంభించారు. కరాటే మాస్టర్ మల్యాల రామస్వామి ఆధ్వర్యంలో ముత్తారం మండలంలోని కెబిజివి ముత్తారం, జడ్పిహెచ్ఎస్ లక్కారం, ముత్తారం, పోతారం పాఠశాలల్లోని విద్యార్థినీలకు ఈ శిక్షణను ఇస్తున్నారు. ఈ నెల 24 నుంచి ఫిబ్రవరి 23వ తేదీ వరకు నెల రోజుల పాటు కరాటే మాస్టర్ రామస్వామి విద్యార్థినీలకు ఈ శిక్షణను ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

## అభ్యర్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి

ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త :



జిల్లాలో గ్రూప్ 3,4 పరీక్షలకు సన్నద్ధమయ్యే అభ్యర్థులు పట్టుదలతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని అదనపు కలెక్టర్‌లు చాహత్ బాజ్‌పాయి, రాజేశంలు అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఆవరణలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆద్వర్యంలో అభ్యర్థులకు ఉపయోగపడే విధంగా రూపొందించిన స్టడి మెటిరియల్‌ను జిల్లా రెవెన్యూ అధికారి రాజేశ్వర్‌తో కలిసి పంపిణి చేశారు. ఈ సందర్బంగా జిల్లా అదనపు కలెక్టర్లు మాట్లాడుతూ జిల్లాలో గ్రూప్స్ పరీక్షలకు సన్నద్ధవుతున్న 99 మంది అభ్యర్థులకు 90 రోజుల శిక్షణ అనంతరం ఈ మెటిరియల్‌ను పంపిణి చేయడం జరిగిందని, అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పోటీ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి సత్యనారాయణ రెడ్డి, జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారి, సంబంధిత శాఖల అధికారులు, తదతరులు పాల్గొన్నారు.

## అంధత్వ నిర్మూలనే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోంది

ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త :



సంపూర్ణ అంధత్వ నిర్మూలనే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం పనిచేస్తుందని జడ్పీటిసి ఫారం జిల్లా అధ్యక్షుడు అరిగెల నాగేశ్వర్‌రావు పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని స్థానిక జనకాపూర్‌లో సీఎం కేసిఆర్ ప్రవేశపెట్టిన కంటి వెలుగు రెండో విడత కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్బంగా వృద్ధులకు డాక్టర్ల బృందంచే కంటి వైద్య పరీక్షలు చేసి కళ్లద్దాలు పంపిణి చేశారు. ఒక్క రోజులో ఓపి 95, కళ్లద్దాలు 20, ఆపరేషన్‌కు నలుగురిని రిఫర్ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సత్యనారాయణ, కోఆర్డినేటర్ శ్యామ్‌లాల్, బీఆర్ఎస్ నాయకులు బొమ్మన రామగౌడ్,ఎంఎల్‌హెచ్‌పి రజిత, లావణ్య, నాజముస్ సాహెర్, సువర్ణ, డాక్టర్లు, ఏఎన్‌ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## భక్త మార్కండేయ స్వామి జయంతి వేడుకలు

కాగజ్‌నగర్‌టౌన్,ప్రభాతవార్త :

కాగజ్‌నగర్ పట్టణంలోని ఓల్డ్ కాలనీలో గల శ్రీ ఉమా మహేశ్వర మార్కండేయ ఆలయంలో భక్త మార్కండేయ స్వామి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆలయ అర్చకులు పరికిపండ్ల కరుణాకర్ గణపతి పూజ, స్వామి వారికి అభిషేకం చేశారు. అనంతరం మందిరం నుండి పట్టణ వీధుల గుండా మార్కండేయ స్వామి వారి శోభయాత్రను వైభవంగా నిర్వహించినట్లు కాగజ్‌నగర్ పట్టణ పద్మశాలీ సేవా సంఘం అధ్యక్షులు దాసరి వెంకటేష్, ప్రధాన కార్యదర్శి కొంగ సంపత్‌కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ పద్మశాలీ సేవా సంఘం గౌరవ అధ్యక్షుడు బూర సమ్మయ్య, గడదాసు నారాయణ, ఉపాధ్యాక్షులు వంగరి రవికుమార్, పొట్టబత్తిని సదానందం, నల్ల కృష్ణ, పడాల రాజయ్య, పుట్ట దత్తాత్రి, గౌరవ సలహాదారులు గాదె వెంకటయ్య, గడదాసు శంకరయ్య, ప్రచార సంయుక్త కార్యదర్శులు కొడం గంగాధర్, దాసరి నారాయణ, ఎక్కల దేవి, వెంకటరాములు, వేముల వెంకటేష్, వివిధ వార్డ్ ఇంచార్జిలు సింగం శ్రీనివాస్, చిందం అశోక్, కొంగ వెంకటేశం, రాపెల్లి రాజన్న, బింగి రమేష్, బూర కుమార్, బోగ సత్యనారాణ, ఈగ రాజేష్, ఆడెపు గోపి, పద్మశాలీ మహిళలు,కుల బాంధవులు పాల్గొన్నారు.



## మానవత్వాన్ని చాటిన జడ్పీచైర్‌పర్సన్ కోవలక్ష్మి

జైనూర్,ప్రభాతవార్త :



తాను నాగోబ దర్బార్‌కు వెళ్తున్న మార్గ మధ్యంలో ట్రాక్టర్ బోల్తాపడి గాయాలపాలైన వారిని దగ్గర ఉండి ఆసుపత్రి తరలించి మానవత్వాన్ని చాటారు జడ్పీచైర్‌పర్సన్ కోవలక్ష్మి. మంగళవారం ఆదివాసుల ఆరాధ్యదైవం కెల్లాపూర్‌లోని నాగోబ దర్బార్‌కు వెళ్తున్న జడ్పీ చైర్‌పర్సన్ కెరమెరి ఘాట్ చేరుచకోగా జైనూర్ నుండి కెరమెరి వైపు వెళ్తున్న ట్రాక్టర్ అదుపు తప్పి బోల్తాపడింది. దీంతో అందులో ఉన్న లేబర్‌లు, డ్రైవర్‌కు గాయాలు అయ్యాయి. విషయం గమనించిన జడ్పీచైర్‌పర్సన్ క్షతగాత్రుల పరిస్థితిని పరిశీలించారు. 108కు కాల్ చేసి అంబులెన్స్ వచ్చే వరకు అక్కడే ఆగి అంబులెన్సులో క్షతగాత్రులను జైనూర్ ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స కోసం తరలించారు. జైనూర్ ఆసుపత్రి వైద్యులకు ఫోన్ చేసి గాయాలపాలైన వారిని పూర్తి స్థాయి చికిత్స అందించాలని సూచించారు. నాగోబా దర్బార్‌కు సమయం అవుతున్నప్పటికి అంబులెన్స్ వచ్చే వరకు ఆగి గాయాలకు గురైన వారిపట్ల జడ్పీచైర్‌పర్సన్ చూపించిన ఆప్యాయత పట్ల స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు.

## ఘనంగా మార్కండేయ జయంతి వేడుకలు

బెజ్జూర్,ప్రభాతవార్త :



బెజ్జూర్ మండల కేంద్రంలో ఈ రోజు పద్మశాలీ సేవా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా మార్కండేయ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని పద్మశాలీలు అందరూ భక్త మార్కండేయ చిత్రపటంతో మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం తాత్కాలిక మార్కండేయ ఆలయ నిర్మాణం చేశారు. అనంతరం మండల అధ్యక్షుడు సామల తిరుపతి పద్మశాలీ సేవా సంఘం పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండలంలోని పద్మ శాలీలంతా ఐక్యంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కనుకుట్ల వెంకటేష్, సర్పంచ్ వడ్డెపల్లి లావణ్య శ్రీనివాస్, ఉప సర్పంచ్ గజం అశోక్, తేలె రాజేష్, ఈగ లక్ష్మి నారాయణ, అవదూత సత్యనారాయణ, పర్ష శంకర్, కాగజ్‌నగరన పద్మశాలీ సంఘం ప్రధాన కార్యదర్శి గడదాసు మల్లయ్య, సామల బాలాజీ, కనుకట్ల శ్రీనివాస్, జొగ్రిగల శ్రీనివాస్, భోగ విలాస్, అల్లె సంతోష్, పర్స మల్లయ్య, గోరంట్ల విజయ్, దామెర్ల గాగయ్య, చిప్ప ఉమేష్, మండల పద్మశాలీ సేవా సంఘం నాయకులు, కులస్థులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలి

చింతలమానేపల్లి,ప్రభాతవార్త :

గ్రామాల అభివృద్ధి కోసం అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని ఈ సందర్భంగా ఎంపీపీ డుబ్బుల నానయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ డుబ్బుల నానయ్య అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా పలువురు సభ్యులు అధికారుల తీరుపై అసహనం వ్యక్తం చేశారు. ఏఈఓలు స్థానికంగా ఉండడం లేదని, రైతులక సూచనలు, సలహాలు ఇవ్వాలని కోరారు. ఏఓ రామకృష్ణ మాట్లాడుతూ ఏఈఓలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. మిషన్ భగీరథ నీరు ఏ గ్రామంలో సరిగా రావడం లేదని సభ్యులు సభ దృష్టికి తీసుకురాగా, కొన్ని గ్రామాల్లో లీకేజీలు, మరమ్మతుల కారణంగా ఇబ్బందులు వస్తున్నాయని అందుకు నిధుల కొరత ఉండని నీటి సరఫరాకు చర్యలు తీసుకుంటామని మిషన్ భగీరథ అధికారులు తెలిపారు. పాఠశాలల్లో మౌళిక సదుపాయాల కల్పనకు కృషిచేయాలని, పాఠశాల్లో పూర్తి స్థాయిలో ఉపాధ్యాయులు లేని చోట సర్దుబాటు చేయాలని ఎంఈఓకు సభ్యులు సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి డుబ్బుల శ్రీదేవి, తహసీల్దార్ మస్కూర్ అలీ, ఎంపిడిఓ మహేందర్, వైస్ ఎంపిపి మనోజిత్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు,ఎంపిటిసిలు, అధికారులు పాల్గొన్నారు.

# కుమ్రంభీం ఆసిఫాబాద్ వార్త



## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

కెరమెరి,ప్రభాతవార్త :



మండలంలోని జోడే ఘాట్ గ్రామానికి చెందిన పెందూర్ రాము కుమ్రం బాది రావుతో కెరమెరికి వస్తు ఒడగా బాబెజరి మూల మలుపు వద్ద ఎదురుగా వస్తున్న ట్రాక్టర్‌ని ఢీ కొట్టడంతో పెందూర్ రాము(32) అక్కడికక్కడే మృందిచెందగా బాదిరావు(45) అపస్మారక స్థితికి చేరుకున్నారు. బాదిరావును కెరమెరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతిచెందినట్లు ఎస్ఐ వెంకటేష్ తెలిపారు. పెందూర్ రాము భార్య ఇంద్రాబాయి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## పండిత,పీఈటి పోస్టులను వెంటనే అప్‌గ్రేడ్ చేయాలి

పెంచికల్‌పేట్,ప్రభాతవార్త :




పెంచికల్‌పేట మండలంలోని మంగళవారం రోజు ఉపాధ్యాయుల స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో ఉపాధ్యాయులు తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న బదిలీల నిర్వహనను ఆపి పండిత, పీఈటి పోస్టులను అప్‌గ్రేడ్ చేసి చేసిన తర్వాతనే నిర్వహించాలని పండిత పీఈటిల ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జిలతో నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పండిత, పీఈటిలు శ్రీధర్, విజయకుమార్, రమాదేవి పాల్గొన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో జడ్పిహెచ్‌ఎస్ పెంచికల్‌పేట పాఠశాల ఉపాధ్యాయులు భాను ప్రకాష్, సుజాత, సమ్మయ్య, నాగేష్, లక్ష్మి, భారతి, శ్రీనివాస్, సురేష్ పాల్గొన్నారు.

## విద్యావంతులుగా ఎదగాలి

జైనూర్,ప్రభాతవార్త :



గ్రామీణ ప్రాంత యువకులు ఉన్నత చదువులు చదివి విద్యావంతులు ఎదగాలని సీఐ రామకృష్ణ అన్నారు. మంగళవారం జైనూర్ మండలంలోని లేండిగూడ, కోలాంగూడా గ్రామంలో పోలీసులు మీకోసం కార్యక్రమంలో భాగంగా దుప్పట్లు, స్వెటర్లు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాంతం అభివృద్ధి చెందాలంటే విద్య చాలా అవసరమని, విద్యతోనే అన్ని రంగాల్లో అభివృద్ధి సాధ్యమన్నారు. పిల్లలను మంచిగా చదివిపించి విద్యావంతులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత పోషకులపై ఉంటుందన్నారు. నిరుపేద వృద్ధులకు 60 దుప్పట్లు చిన్నారులకు 20 స్వెటర్లు అందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ మధుకర్, సర్పంచ్ సిడాం భీంరావు, ఉప సర్పంచ్ ఖియామొద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

## చిరుధాన్యాల సాగుపై అవగాహన

దహెగాం,ప్రభాతవార్త :

దహెగాం మండలంలోని గిరవెల్లి గ్రామంలో అంతర్జాతీయ చిరు ధాన్యాల సంవత్సరంను పురస్కరించుకొని మంగళవారం మండల వ్యవసాయాధికారి వంశీకృష్ణ గ్రామంలో ర్యాలీ నిర్వహించి గ్రామ రైతులకు చిరుధాన్యాల సాగుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయాధికారి మాట్లాడుతూ రైతులందరూ చిరుధాన్యాలైన రాగులు, సజ్జలు, కొర్రలు, సామలు, ఉదాలు, గల పంటలను సాగు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ సుష్మిత, గ్రామ రైతులు గ్రామంలోని మహిళ రైతులు పాల్గొన్నారు.

# పోడు భూములకు పట్టాలు త్వరలో అందిస్తాం...

### -నాగోబా ఆలయ అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేస్తాం
### - మంత్రి సత్యవతి రాథోడ్



**ఆదిలాబాద్, ప్రభాతవార్త:**
గిరిజన తండా, గూడాల అభివృద్ధి తెలంగాణ ధ్యేయమని గిరిజన శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. 78 సంవత్సరాల నుంచి ఈ నాగోబా జాతరను మెస్రం వంశీయులు భక్తిశ్రద్ధలతో



గిరిజన తండాల నడుమ అడవి ప్రాంతం గుండా పాదయాత్ర చేస్తూ చివరగా నాగోబా జాతర రోజు పూర్తి చేసి వారం రోజులపాటు ఘనంగా నాగోబా జాతర వేడుకలను జరుపుకుంటారు. నాగోబాను దర్శించుకోవడానికి ఆదివాసీ గిరిజనులు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పలు గ్రామాల నుంచి మన జిల్లాల నుంచి ఇక్కడికి విచ్చేసి వాళ్ళ మొక్కులను తీర్చుకుంటారు. నాగోబా జాతరను పురస్కరించుకొని ప్రజాదర్బార్‌ను ఐటీడీఏ ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ దర్బార్‌కు ముఖ్య అతిథులుగా గిరిజన శాఖ మంత్రి సత్యవతి, దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి హాజరయ్యారు. ఆదివాసీల సాంప్రదాయాలతో డోలు భాజాల నడుమ ఘనంగా ఆదివాసీలు స్వాగతం పలికారు. ప్రజాదర్బార్‌లో ఆదివాసీల నృత్యాలు సభకు ప్రత్యేక ఆకర్షణంగా నిలిచాయి. వీరిని వేరే జిల్లా నుంచి ఆదివాసీ సాంస్కృతిక నృత్యాలు చేయడానికి భక్తులను అలరించడానికి ఆదివాసీల నృత్యాల ప్రత్యేక చూపించడానికి తీసుకు రావడం జరిగింది. ఈసందర్భంగా మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సమ్మక్క సారక్క జాతర తర్వాత అంత పెద్దగా జరుపుకునే జాతర నాగోబా జాతర అన్నారు. పాటేల్ మహాజన్ ఆలయ కమిటీ నాయకులు వివరించినటువంటి సమస్యలన్నీ ఒకదాని వెంట ఒకటి పరిష్కరిస్తామన్నారు. ఆలయ కమిటీ అభివృద్ధి కోసం రూ.50లక్షలు నిధుల మంజూరు పత్రాన్ని అందజేశారు. అనంతరం మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల నుంచి మా ఆదివాసీలు సాంప్రదాయబద్ధంగా నాగోబా జాతరను ఘనంగా జరుపుకోవడం మా ఆదివాసీ మెస్రం వంశీకులు ఈ కార్యక్రమం ముందుండి నడిపించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. గతంలో గిరిజనులను కేవలం ఓటు బ్యాంకు గాని చూశారని తెలంగాణ రాష్ట్రం వచ్చాక అనేక సంక్షేమ పథకాలు వల్ల అభివృద్ధి కోసం 10శాతం రిజర్వేషన్ చేయడం వల్ల గిరిజన బిడ్డల అభివృద్ధికి ఎంతో దోహదపడుతుందన్నారు. నాగోబా ఆలయ అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఫారెస్ట్ భూముల కోసం కేంద్రానికి ఎన్నోసార్లు చెప్పిన ఇప్పటికీ ఫారెస్ట్ భూములను పట్టించుకోకుండా వ్యవహరిస్తున్నారని అన్నారు. చివరగా దర్బార్‌లో గిరిజనులు వారి సమస్యలను అర్జీల రూపంలో ప్రజానిధులకు అధికారులకు అందజేసి పరిష్కరించాలని కోరారు. ఈకార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, జిల్లా ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే రేఖనాయక్, రాథోడ్ బాపురావు,జడ్పీ చైర్మన్ రాథోడ్ కోవలక్ష్మీ, డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, మాజీ మంత్రి జి. నగేష్ పాల్గొన్నారు.

## బీసీ సంఘాల అభ్యున్నతికి కృషి
### -ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు

ఆదిలాబాద్, ప్రభాతవార్త: బీసీ సంఘాల అభ్యున్నతికి తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో ఇటీవలే నూతనంగా ఎన్నికైన బీసీ గ్రామ కమిటీలు, సంఘాల నేతలకు ఎమ్మెల్యే శాలువాలతో సత్కరించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బీసీ సంఘాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు. బీసీ సంఘంలోని సమస్యలను తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తానన్నారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తోట వెంకటేష్, పీఏసీఎస్ చైర్మన్ వెల్మ శ్రీనివాస్‌రెడ్డి, మొట్టె కిరణ్‌కుమార్, రవికాంత్ యాదవ్, బీసీ సంఘం తలమడుగు గ్రామ కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆసం రవి, బడగరి శ్రీకాంత్, పల్లి(బి) అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కటకం శ్రీనివాస్ మామూళ్ల గంగాధర్, సంఘం నాయకులు సత్యపాల్, బట్టు స్వామి, ఉశన్న పాల్గొన్నారు.

## ప్రైవేట్ పాఠశాలల సంఘం ట్రస్మా క్యాలెండర్ ఆవిష్కరణ

**మంచిర్యాల, ప్రభాతవార్త:**
తెలంగాణ ప్రైవేట్ పాఠశాలల సంఘం ట్రస్మా మంచిర్యాల జిల్లా సంఘం క్యాలెండర్‌ను జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. ట్రస్మా జిల్లా అధ్యక్షుడు రాపోలు విష్ణువర్ధన్‌రావు, ట్రస్మా సభ్యులు పాల్గొని ప్రైవేట్ పాఠశాలల సమస్యలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి జాడి పోచయ్య, సెక్టోరియల్ ఆఫీసర్‌శ్రీనివాస్, ట్రస్మా జిల్లా అధ్యక్షులు రాపోలు విష్ణువర్ధన్ రావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు కస్తూరి పద్మ చరణ్, జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ గోపతి సత్తయ్య, జిల్లా స్పోర్ట్స్ సెక్రటరీ పెంచాల శ్రీధర్, జిల్లా నాయకులు జుల్ఫికర్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## కారం సాయిరాం రెడ్డికి ఘన స్వాగతం

**కాగజ్‌నగర్,ప్రభాతవార్త :**



కౌటాల మండలానికి చెందిన కారం సాయిరాం రెడ్డి హిమాలయాల్లోని కేదారికాంత శిఖరాల్లో 12500 ఫీట్ల 20 కిలో మీటర్ల దూరాన్ని 4 రోజుల్లో కాలి నడకన శిఖరాన్ని చేరుకుని సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప ఫ్లెక్సీతో ప్రదర్శించి అభిమానాన్ని చాటుకున్నాడు. మంగళవారం ఢిల్లీ నుండి తెలంగాణ ఎక్స్‌ప్రెస్‌కు వచ్చిన సాయిరాం రెడ్డికి బీఆర్ఎస్ పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం నిత్యానందాన సంత్రానికి చేరుకోగా జడ్పీ వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు,ఎమ్మెల్యే కోనేరు కోనప్ప సతీమణి కోనేరు రమాదేవి కారం సాయిరాం రెడ్డికి శాలువాతో సత్కరించి అభినందించారు. అదే విధంగా ఎమ్మెల్యే కోనేరు కోనప్ప ఫోన్ ద్వారా సాయిరాంరెడ్డిని అభినందించారు. ఈ కార్యక్రమంలో కోనేరుఫణి, సోషల్ మీడియా అధ్యక్షుడు కోరంట్ల సంతోష్, కౌన్సిలర్లు, ఎమ్మెల్యే అభిమానులు, బీఆర్ఎస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, కౌటాల మండలం ముత్యంపేట గ్రామానికి చెందిన యువకులు, తదితరులు పాల్గొన్నారు.

### జుమ్మెరాత్‌పేట్ పాఠశాలలో ఎగ్జామ్‌వారియర్స్ ఆర్ట్ కాంపిటీషన్

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :**
నిర్మల్ పట్టణంలోని జుమ్మెరాత్‌పేట్ హైస్కూల్‌లో నిర్వహించే ఎగ్జామ్‌వారియర్స్ ఆర్ట్ కాంపిటీషన్ పోటీలను మంగళవారం రోజు బీజేపీ సీనియర్ నాయకులు డాక్టర్ మల్లికార్జున్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనవరి 27న జరిగే పరీక్షాపే చర్చ మన్‌కి బాత్ కార్యక్రమంలో విద్యార్థులందరూ పాల్గొని పరీక్షలకు ఏ విధంగా సిద్ధం కావాలని, పరీక్షల పట్ల భయాన్ని తొలగించేవిధంగా భారతదేశ ప్రధానమంత్రి నరేంద్రమోడీ గారి ప్రసంగాన్ని విద్యార్థులందరూ వీక్షించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ పరమేశ్వర్, ఎస్ఎంసి చైర్మన్ నాంపల్లి శశిరాజు వర్మ, అనుముల శ్రావణ్, లక్కడి శ్రావణ్ రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.



# ఆదిలాబాద్ వార్త

## జాతీయ బాలికల దినోత్సవంలో బలరాం జాదవ్

**నేరడిగొండ, ప్రభాతవార్త:**



మండలంలోని లఖంపూర్ బాలికల గిరిజన పాఠశాలను తెలంగాణ రాష్ట్ర అధ్యాపక సంఘం ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్ సందర్శించారు. జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా పాఠశాలను సందర్శించిన బలరాం విద్యార్థినులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. 3 నుంచి 10వ తరగతి వరకు ఉత్తమ విద్యార్థినులకు బహుమతులు అందజేసి వారిని ప్రశంసించారు. బలరాం మాట్లాడుతూ రాబోయే పరీక్షల్లో విద్యార్థినులు అందరూ కష్టపడి చదివి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు పాఠశాలకు మంచి పేరు తేవాలన్నారు. ఈకార్యక్రమంలో బలరాంతో పాటు సర్పంచ్ జంగు, తపస్ మండల అధ్యక్షులు రాథోడ్ ఉత్తమ్, పాఠశాల వార్డెన్ విజయకుమారి, పీడీ రాధ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీల ద్వారా పౌష్టికాహారం

**నేరడిగొండ, ప్రభాతవార్త:**



అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులకు, బాలింతలకు క్రమం తప్పకుండా పౌష్టికాహారం అందించాలని మండల సూపర్‌వైజర్ మంజుల అన్నారు. మంగళవారం మండలంలోని వడూర్, బొండిడి గ్రామాలలో విజిట్ నిర్వహించారు. వడూర్ గ్రామంలో 3వ అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించారు. పిల్లల హాజరు శాతం, సరుకుల సరఫరా, తదితర వాటిని పరిశీలించి ఇంటి గృహ సందర్శన చేసి వివిధ రకాల జాగ్రత్తలు పాటించాలన్నారు. అంతేకాకుండా బొండిడి గ్రామంలో ఆరు నెలల బాబుకి అన్నప్రాసన చేయడం జరిగింది. ఈకార్యక్రమానికి పెద్దలు బాలింతలు, గర్భవతులు పిలిపించి ప్రతి విషయాలను వివరించారు. ఇందులో అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## బాసరకు ప్రత్యేక బస్సుల ఏర్పాటు

**ముధోల్, ప్రభాతవార్త :**



వసంత పంచమి సందర్భంగా బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయానికి భైంసా నుంచి వయా బాసర, హైదరాబాద్‌కు రెగ్యులర్‌గా నడిచే బస్సులతో పాటు అదనంగా 5 సర్వీసులు నడపడం జరుగుతుందని మంగళవారం డిపో మేనేజర్ అమృత తెలిపారు. అదేవిధంగా భైంసా నుంచి బాసర , బాసర నుంచి నిజామాబాద్ ప్రతీ 10 నిమిషాలకు ఒక పల్లె వెలుగు బస్ నడుపబడుతుందని తెలిపారు. ప్రయాణీకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆర్టీసీని ఆదరించాలని కోరారు.

# కంటి వెలుగు శిబిరాలను పరిశీలించిన ఎమ్మెల్యే



బెల్లంపల్లి, ప్రభాతవార్త:

బెల్లంపల్లి మండలం, తాల్లాగురిజల గ్రామంలో భీమిని మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న కంటివెలుగు శిబిరాన్ని పరిశీలించి, పరీక్షలు పూర్తి అయిన వారికి ఉచిత కళ్ళజోడులు పంపిణీ చేసిన బెల్లంపల్లి నియోజకవర్గం దుర్గం చిన్నయ్య. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కంటి వెలుగు శిబిరాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని, ముఖ్యమంత్రి కేసిఆర్ తెలంగాణ ప్రజల కోసం అందజేస్తున్న పథకాలను ప్రతిఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని అన్నాడు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ నిరంజన్ గుప్తా, బెల్లంపల్లి ఎంపీపీ శ్రీనివస్, తాల్లా గురిజాల సర్పంచ్ రంజిత, ఎంపీటీసీ శకుంతల, భీమిని సర్పంచ్ కమలభాయ్, ఎంపీటీసీ కొట్రంగి సంతోష్ స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, సంభందిత అధికారులు తదితరులు పాల్గోన్నారు.

## ఇటిక్యాలలో ఘనంగా మార్కండేయ జయంతి వేడుకలు

లక్షెట్టిపేట, ప్రభాతవార్త:



లక్షెట్టిపేట మున్సిపల్ పరిధిలోని ఇటిక్యాల గ్రామంలో హనుమాన్ మందిరం ఆలయంలో పద్మశాలి సంఘం నాయకులు మార్కండేయ జయంతి ఘనంగా నిర్వహించారు. వేదపండితులు కట్ట అశోక్ ఆధ్వర్యంలో యార్కండేయ చిత్రపటానికి పూలమాలలు వేసారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నల్మాస్ కాంతయ్య, కౌన్సిలర్ గడికొప్పుల ఉమాకిరణ్, చెల్ల నాగభూషణం, కో ఆప్షన్ సభ్యులు నూనె ప్రవీన్, గూడెం ఆలయ డైరుక్టర్ వేముల రాజగురువయ్య, పద్మశాలి సంఘం అధ్యక్షుడు కట్ల చంద్రయ్య, పోతు మహేష్, గుండ శోభన్, దోంతుల రమేష్, కట్ల మల్లేష్, రామన్న, వెంకటస్వామి, సతీష్, గ్రామస్థులు ప్రభాకర్,, పెట్టెం తిరుపతి, పెట్టెం శ్రీనివాస్, గడికొప్పుల కిష్టయ్య, కుమార్స్వా తదితరులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లి 25వ వార్డులో బస్తీ దవాఖాన ప్రారంభం

బెల్లంపల్లి, ప్రభాతవార్త:



మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మున్సిపాలిటీలోని 25వ వార్డులో నిర్మించిన బస్తి దవాఖాన ప్రారంభోత్సవ కార్యక్రమానికి బెల్లంపల్లి శాసనసభ్యులు దుర్గం చిన్నయ్య, మంచిర్యాల జిల్లా కలెక్టర్ భారతిహోళికేరి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ జక్కుల శ్వేత-శ్రీధర్, వైస్ చైర్మన్ బత్తుల సుదర్శన్, స్థానిక కౌన్సిలర్ తుంగపల్లి సుజాత ఇతర కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, వార్డు సభ్యులు, సంభందిత అధికారులు, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నిందితులను రిమాండ్ కొరకు కోర్టుకు పంపిన లక్షెట్టిపేట ఎస్ఐ

లక్షెట్టిపేట, ప్రభాతవార్త:

లక్షెట్టిపేట పట్టణంలోని ఊత్కుర్ చౌరస్తాలో ఇటివల జరిగిన గొడవలో నిందితులైన ఉదారం, తండ్రి అసూజీ, గిలారాం,తండ్రి అసూజీ అనే ఇద్దరు నిందితులను అరెస్టు చేసి కోర్టుకు రిమాండ్‌కు తరలించడం జరిగింది. ఉదారాం, గిలారాం ఇద్దరు రాజస్తాన్‌కు చెందిన వ్యక్తులు. గత కొన్ని సంవత్సరల నుండి బస్టాండ్ ఏరియలో పాల ప్యాకెట్లు పాల పదార్థల వ్యాపారం చేసుకుంటున్నారు. ఈ నెల 21వ తేదీన ఊత్కూర్ చౌరస్తాలో జర్సీ బాదాం విల్కు డిస్ట్రిబ్యూషన్ విషయంలో జెండా వెంకటాపూర్‌కు చెందిన పెట్టెం రవి, బలరావుపేట్‌కు చెందిన బగ్గని నరేష్ అనే ఇద్దరు వ్యక్తులతో ఏజెన్సీ విషయంలో గొడవ జరిగింది. ఈ గొడవలో రవి, నరేష్‌లను రాజస్థాన్‌కు చెందిన పైన తెలిపిన వ్యాపారులు ఇద్దరు బలంగా కొట్టడంతో తీవ్ర గాయలు అయ్యాయి. గాయపడ్డ పెట్టెం రవి సోదరుడు పెట్టెం శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసేకోని దర్యాప్తు చేపట్టి నిందితులను రిమాండ్ కొరకు కోర్టులో ఈ రోజు హాజరు పరిచామని లక్షెట్టిపేట ఎస్సైఎస్ లక్ష్మణ్ తెలిపారు.

## ఘనంగా జాతీయ బాలికా దినోత్సవం

**-బాలికలకు మరింత భద్రత కల్పించాలి**

**-సమాజం బాలికలపై వివక్ష చూపడం తగదు**

రామకృష్ణాపూర్, ప్రభాతవార్త:



రామకృష్ణాపూర్ పట్టణంలోని సూపర్ బజార్ ఏరియా సెంటర్‌లో సెంటర్ ఫర్ లీగల్ ఎయిడ్ అండ్ సోషల్ అవేర్నస్ (క్లాస్) డైరెక్టర్ అడ్వకేట్ మోతె రాజలింగు ఆధ్వర్యంలో మంగళవారం రోజున జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో బాలికలకు మరింత భద్రతా కల్పించాలని, సమాజంలో బాలికలపై వివక్ష చూపడం తగదు అని బాలికల సంరక్షణ, హక్కులు, ఆరోగ్యం, విద్య, సామాజిక ఎదుగుదల మొదలైన అంశాలపై సంబంధిత అధికారులు అవగాహన కల్పించాలన్నారు. రాజకీయ పార్టీలు, కమ్యూనిటీ సంఘాలు బాలికలు ఎదుర్కొంటున్న సవాలను గుర్తించి వారి మానవ హక్కులను నెరవేర్చే దిశగా వారిని శక్తివంతం చేయడం పై దృష్టి సాదించాలన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరు బాలికల హక్కుల తరుపున గొంతుకలు కావాలన్నారు. బాలికలకు మెరుగైన ఆరోగ్య సేవలు విద్యలో సమాన అవకాశాలు లింగ ఆధారిత వివక్ష బాలికలపై హింస లేని సమాజ నిర్మాణమే లక్ష్యంగా బాలికల దినోత్సవాన్ని నిర్వహించుకోవాలన్నారు. ఈ క్యాక్రమంలో డిజెస్.పి జిల్లా అధ్యక్షుడు నందిపాటి రాజు, మునీర్, మాతంగి రాజయ్య, గండి రమేష్, బత్తిని రాజు, ఆవుల శ్రీను, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఓటర్ల దినోత్సవం పోటీలు

మంచిర్యాల, ప్రభాతవార్త:



జాతీయ ఓటర్ల దినోత్సం సందర్భంగా జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కేంద్రంలోని బాలల ఉన్నత పాఠశాల ఆవరణలో 8,9,10 తరగతికి చెందిన విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాస, పాటలు పెయింటింగ్ పోటీలు నిర్వహించారు. పోటీల్లో పాల్గొన్న విద్యార్థుల నుద్దేశించి డి.ఈ.ఓ కార్యాలయ సి.ఎం.ఓ కె చౌదరి మాట్లాడుతూ ప్రజాస్వామ్యంఓల ఓటు వజ్రాయుధంలాంటిదని 18సంవత్సరాలు నిండిన పౌరులకు ఓటు హక్కు ఉంటుందని, ఓటింగ్ సందర్భంలో ఎక్కడున్నా ఓటు హక్కు వినియోగించుకునేలా కుటుంబంలో సమాజంలో చైతన్య కలిగించాలని అన్నారు. పోటీలకు సమన్వయకర్తగా గ్రీన్‌కోర్ జిల్లా కోఆర్డినేటర్ గుండేటి యోగేశ్వర్ వ్యవహరించారు. న్యాయ నిర్ణేతలుగా జీ.రాజగోపాల్, అల్లాడి శ్రీనివాస్, ఎంజదత్తకుమార్, బి. నారాయణరావు, వ్యవహరించారు. జిల్లాలోని విద్యార్థినీ విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పోటీలలో పాల్గొని ప్రతిభ చాటారు. పలువురు గైడ్ టీచర్స్ పాల్గొన్నారు.

మంచిర్యాల వార్త

## కంటి వెలుగు పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

దండేపల్లి రూరల్, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన రెండవ విడుత కంటి వెలుగు పథకాన్ని ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలని దండేపల్లి మండల పరిషత్ అధ్యక్షుడు ఎంపీపీ గడ్డం శ్రీనివాస్ కోరారు. దండేపల్లి మండలం చింతపల్లిలో మంగళవారం రెండవ విడుత కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రజలలో వెలుగు నింపేందుకు కంటి వెలుగు కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ గ్రామన నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రజలు కంటి సమస్య దూరం, దగ్గర దృష్టి లోపం ఉంటే తప్పకుండా కంటి వెలుగు శిబిరానికి వచ్చి కంటి పరీక్షలు చేయించుకోవాలన్నారు. కంటి పరీక్ష అవసరం ఉంటే వారికి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపించడం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పసర్తి అనిల్, ఎంపిడివో మల్లేశం, సర్పంచ్ అక్కల దేవేంద్ర, ఉపసర్పంచ్ అక్కల తిరుపతి, నాయకులు అక్కల రాజు, లింగంపల్లి బాపు, మల్యాల శ్రీనివాస్, గోపు రవి, వైద్యులు సతీష్, శోభారాణి, హెల్త్ సూపర్‌వైజర్ లక్ష్మణన, కార్యదర్శి పున్నం, ఆశ కార్యకర్తలు, అంగన్వాడి టీచర్లు, ఐకెపి విఓఏలు తదితరులు పాల్గొన్నారు.

## దండేపల్లిలో మార్కండేయ స్వామి జయంతి వేడుకలు

దండేపల్లి రూరల్, ప్రభాతవార్త:



పద్మశాలి కులబంధువుల ఆరాధ్య దైవమైన మార్కండేయస్వామి మహర్షి జయంతి సురస్కరించుకొని దండేపల్లిలో పద్మశాలి సంఘ భవనంలో మంగళవారం మార్కండేయ స్వామి జయంతి వేడుకలను సంఘం నాయకులు వైభవంగా నిర్వహించారు. ముందుగా ఆలయంలో అర్చకుడు బ్రహ్మశ్రీ నూతి బ్రహ్మచారి శ్రీమార్కండేయ స్వామికి మహారుద్రభిషేకంతో పాటు ప్రత్యేక పూజలను నిర్వహించగా, పద్మశాలి కులబంధువులు ప్రత్యేక పూజలతో మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం పద్మశాలి సంఘం పట్టణ అధ్యక్షుడు వోడ్నాల శంకర్ పతాకానినసర ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు వడ్డెపల్లి దేవయ్య, కుడికాల రాజ్‌కుమార్, ఎనగందుల దుబ్బయ్య, శ్రీనివాస్, శంకర్, దేవేందర్, రామస్వామి, రవి, తిరుపతి, శంకర్ గంగన్న, సత్యంలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు అవగాహన సదస్సు

రామకృష్ణాపూర్, ప్రభాతవార్త

మంగళవారం రోజున స్వచ్ఛ సర్వేక్షన్‌లో భాగంగా తడి చెత్తను, పొడి చెత్తను వేరు చేయడం గురించి జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులకు అవగాహన కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా క్యాతనపల్లి మున్సిపాలిటీ కమీషనర్ వెంకట నారాయణ మాట్లాడుతూ తడి చెత్త, పొడి చెత్త నిర్వహణను సక్రమంగా చేసినట్లయితే భవిష్యత్తు తరాలకు చేకూరే లాభాల గురించి వివరించారు.. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జంగం కళ, మేనేజర్ నాగరాజు, వసంత్, ఇంచార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్, తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ క్రైమ్ పట్ల విద్యార్థులు జాగ్రత్తగా ఉండాలి

**- అవగాహన కల్పించిన భైంసా రూరల్ పోలీసులు**



*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*
సైబర్ క్రైమ్‌పట్ల విద్యార్థిని, విద్యార్థులు అవగాహన కలిగి, జాగ్రత్తగా ఉండాలని భైంసా రూరల్ పోలీసులు అన్నారు. మంగళవారం రోజు భైంసా మండలం తిమ్మాపూర్ జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో ఆర్థిక నేరాలు(సైబర్ క్రైమ్)పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సంధర్భంగా భైంసా రూరల్ ఏఎస్సై గంగారాం నాయక్ మాట్లాడుతూ ఆర్థిక మోసాలను ఎలా అరికట్టాలో, మొబైల్ ఫోన్లు ఎలా వాడుట గురించి తెలిపారు. మొబైల్‌ఫోన్లో వచ్చిన ఓటిపిలను ఎవరికి చెప్పవద్దని, గుర్తు తెలియని లింకులను ఓపెన్ చేయవద్దని సూచించారు. విద్యార్థులు ఇక్కడ తెలుసుకున్న విషయాలను మీ తల్లితండ్రులకు తెలియ జేయాలని అన్నారు. కొందరు మోసగాళ్లు బ్యాంక్ నుంచి ఫోన్ చేస్తున్నామని వివరాలు చెప్పాలని అన్న సరే నమ్మవద్దన్నారు. ఏ బ్యాంక్ అధికారి కూడా నేరుగా ఎవరికి ఫోన్ చేయ్యరనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. ఎవరైనా సైబర్ క్రైమ్ వల్ల డబ్బులు పోగొట్టుకుంటే వెంటనే సంబంధిత పోలీస్‌స్టేషన్‌లో సంప్రది ంచాల న్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు కె.వినాయకరెడ్డి, హెడ్‌కానిస్టేబుల్ రామారావు, కానిస్టేబుళ్ల శ్రీధర్‌రెడ్డి, సతీష్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అమాయక రైతులపై కక్షసాధింపు ధోరణి పనికిరాదు

**- మాజీ ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి**

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*
మాస్టర్ ప్లాన్ పేరిట అమాయక రైతులపై మంత్రి అల్లోలకు కక్షసాధింపు ధోరణి పనికిరాదని మాజీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి హితవుపలికారు. మంగళవారం రోజున మహేశ్వర్‌రెడ్డి తన నివాసంలో మాస్టర్‌ప్లాన్, మంత్రి భూ కబ్జాలపై విలేకర్ల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మహేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ స్థానిక మంత్రి అల్లోల చెరువులను, కుంటలను ఆక్రమించుకోవడమే కాకుండా డివన్ పట్టాలను దోచుకున్నారని, అది చాలదు అన్నట్లు మాస్టర్ ప్లాన్ పేరిట జిల్లాను దోచుకోవాలనే ఉద్దేశంతో రైతులు పండించే పంటపొలాలపై కన్ను పడిందని అన్నారు. జిల్లాలోని వందల ఎకరాలను కుటుంబానికి, అనుచరులకు దారాదత్తం చేయడానికి మంత్రి ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. సర్వే నెంబర్లు 254,255,256 బూములను తక్కువ ధరకు కొనుగోలు చేసి, ఆ భూములలో నాలాలు పోతే వాటిని తొలగింపచేసి, మాస్టర్‌ప్లాన్ పేరిట ఇండస్ట్రియల్ జోన్‌లో ఉన్న దానిని రెసిడెన్షియల్ జోనుగా మారుస్తున్నారని ధ్వజ మెత్తారు.



234,235 సర్వే నెంబర్‌కు సంబంధించిన గతంలో గంగారెడ్డికి సంబంధించినది, ఆ భూములను అల్లోల రేవంత్ రెడ్డికి కట్నం కింద వచ్చిన భూమి ఇండస్ట్రియల్ ఏరియా ఉండగా , దానిని రెసిడెన్షియల్ జోనుగా ఎలా మారుస్తారని ప్రశ్నించారు. రెసిడెన్షియల్ జోన్‌లో ఉన్న ఇంటిని , కాలనీని గ్రీన్‌జోనుగా మార్చడం, కేవలం కక్షపూరితమే తప్పా మరొకటి కాదని, నాపై కోపం ఉంటే నా ఒక్క ఇంటిని మార్చాలని, కానీ కాలనీవారు ఏం చేశారని ప్రశ్నించారు. పిల్ల పల్లి దారిలో ఉన్న చెరువులో కట్టిన కలెక్టరేట్ సముదాయాన్ని గ్రీన్ జోన్ నుంచి కమర్షియల్ జోన్‌గా కనబడుట చేయడం జరిగిందని, క్రషర్ ఏరియా పక్క చెరువులో మంత్రి, మంత్రి బంధువులు కొనుగోలు చేసిన భూములను ఏ లెక్క ప్రకారం రెసిడెన్షియల్ జోన్‌గా మార్చాలని ప్రశ్నించారు. నిర్మల్ పరిధలోని మంజులాపూర్ వ్యవసాయ భూములను ఇండస్ట్రియల్ జోనుగా మార్చడానికి కేవలం వారు అక్కడ భూములను అమ్మడం లేదనే అక్కస్సుతో అని మంత్రిపై ఏలేటి మండిపడ్డారు. మంత్రి మాస్టర్‌ప్లాన్‌పై నాటకాలు ఆడుతున్నారని, మెడలువంచైనా మాస్టర్‌ప్లాన్‌ను అడ్డుకుంటామని రైతులకు మహేశ్వర్‌రెడ్డి భరోసానిచ్చారు. మాస్టర్‌ప్లాన్ రద్దు చేయకపోతే కాంగ్రెస్ పార్టీ తరపున జిల్లా వ్యాప్తంగా ఉద్యమం తీవ్రతరం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దొడ్డికింది ముత్యంరెడ్డి, జడ్పిటిసి రమణరెడ్డి, మామడ మండల అధ్యక్షుడు బాపిరెడ్డి, నాయకులు చంద్రకాంత్, ఉదయ్‌గౌడ్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీ భక్తజంగల్ హనుమాన్ ఆలయాన్ని సందర్శించిన మున్సిపల్ చైర్మెన్

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*



నిర్మల్ పట్టణంలోని బంగల్‌పేట్ శివారు ప్రాంతంలో పురాతన ప్రసిద్ది చెందిన శ్రీ భక్తజంగల్ హనుమాన్ ఆలయాన్ని మంగళవారం రోజు మున్సిపల్ చైర్మెన్ గండ్రత్ ఈశ్వర్ సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి కృషి, సహకారంతో నిధులు 25 లక్షలు ఆలయ నిర్మాణానికి మంజూరు చేయడం జరిగిందన్నారు. నిర్మల్ నియోజకవర్గంలో దాదాపు 650 నూతన ఆలయాలను మంత్రి అల్లోల కృషితో నిర్మించడం జరిగిందని అన్నారు. హనుమాన్ మాలధారణ కాలంలో వందల సంఖ్యలో హనుమాన్ స్వాములు ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారన్నారు. ఆలయ పరిసరాలను ఆయన పరిశీలించారు. ఆయనవెంట మార్కెట్ కమిటి చైర్మెన్ చిలుక రమణ, ఆలయ అధ్యక్షులు బిట్లింగు రాజేశ్వర్, తదితరులు ఉన్నారు.

# మాస్టర్‌ప్లాన్‌పై రైతులు, ప్రజలు ఎలాంటి ఆందోళనలు చెందవద్దు

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*
నిర్మల్ పట్టణంలోని మంజులాపూర్ ప్రాంతంలో మంగళవారం రైతులతో మున్సిపల్ చైర్మెన్ ఈశ్వర్ మున్సిపాలిటి మాస్టర్‌ప్లాన్, పారిశ్రామిక జోన్‌ను పరిశీలించారు. తల్వేద మంజులాపూర్ ప్రాంతాల్లో రహదారులు బైపాస్ రోడ్డు విస్తరణపై మ్యాపును టౌన్ ప్లానింగ్ అధికారులు, రైతులతో కలిసి మున్సిపల్ చైర్మెన్ పరిశీలించారు. మాస్టర్‌ప్లాన్ పారిశ్రామిక జోన్‌కు సంబంధించి రైతులు వ్యక్తం చేస్తున్న అభ్యంతరాలను పరిగణలోకి తీసుకుంటామని తెలిపారు. రైతులు ఎవరూ ఆందోళన చెందవద్దని కోరారు. మాస్టర్‌ప్లాన్ పారిశ్రామిక జోన్ విషయంలో రైతులు, ప్రజలు అధైర్యపడొద్దని, బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని రాష్ట్ర మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డితో చర్చించామన్నారు. రైతులకు అండగా మంత్రి ఉంటారని అన్నారు. ప్రతీ ఒక్కరికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆయన వెంట టిపిఓ సుమలత, కౌన్సిలర్ దర్శనం సాయన్న, ఆత్మ డైరెక్టర్ వినయ్, మాజీ ఎంపిపి అయిండ్ల పోశెట్టి, రాజారెడ్డి, రాంచందర్‌రెడ్డి, బాపురెడ్డి, గంగారెడ్డి, రైతులు, ప్రజాప్రతినిధులు, నాయకులు ఉన్నారు.



## నిర్మల్ వార్త

# రైతుల భూములు కోల్పోతున్న మాస్లర్‌ప్లాన్‌ను వెంటనే రద్దుచేయాలి

**- కలెక్టరేట్‌లో బిజెపి నాయకుల వినతి**

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*



తప్పుల తడకగా ఉన్న, రైతుల భూములు కోల్పోతున్న నిర్మల్ మున్సిపాలిటి మాస్టర్ ప్లాన్‌ను వెంటనే రద్దుచేయాలని మంగళవారం రోజు బీజేపీ నాయకులు నిర్మల్ జిల్లా కలెక్టరేట్‌లో నిరసన తెలిపారు. అనంతరం కలెక్టరేట్ కార్యాలయ అధికారికి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బీజేపీ పార్లమెంట్ కన్వీనర్ అయ్యన్నగారి భూమయ్య మాట్లాడుతూ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి తన కుటుంబ సభ్యులకు, అనుచరులకు అనుగుణంగా ఉండేవిధంగా గ్రీన్ జోన్‌లో ఉన్నటువంటి వారి భూములను కమర్షియల్, రెసిడెన్షియల్ జోన్‌లోకి మార్చుకుని, సామాన్య రైతుల భూములను, ప్రజల ప్లాట్లను ఇండస్ట్రియల్ జోన్‌లోకి మార్చి మాస్టర్‌ప్లాన్‌ను రూపొందించారన్నారు. వెంటనే ఈ మాస్టర్‌ప్లాన్‌ను రద్దుచేసి రైతులకు, ప్రజలకు ఆమోదం తీసుకుని శాస్త్రీయంగా కొత్త మాస్టర్‌ప్లాన్ రూపొందించాలని భారతీయ జనతాపార్టీ డిమాండ్ చేస్తుందన్నారు. లేనిపక్షంలో ప్రజలు, రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని బీజేపీ నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శులు సామ రాజేశ్వర్‌రెడ్డి, మెడిసెమ్మ రాజు, సీనియర్ నాయకులు అంజుకుమార్‌రెడ్డి, ఒడిసెల శ్రీనివాస్, అయ్యన్నగారి రాజేంర్, అసెంబ్లీ నాయకులు అప్పాల గణేష్ చక్రవర్తి, దళితమోర్చా జిల్లా అధ్యక్షులు రాచకొండ సాగర్, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు ఒడిసెల అర్జున్, కౌన్సిలర్ శ్రీధర్, నర్సాపూర్ మండల అధ్యక్షులు ఠాకూర్ అర్జున్, మండల సీనియర్ నాయకులు బరుకుంట నరేంధర్, బిజెవైఎం నాయకులు వెంకటేష్, పట్టణ నాయకులు కొండాజి శ్రావణ్, గిల్లి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# టిఎస్ఐడిసి చైర్మెన్ వేణుగోపాలచారిని కలిసిన మాజీ ఎంపిటిసి

*ముధోల్, ప్రభాతవార్త :*



తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పోరేటషన్ (టిఎస్ఐడిసి) చైర్మెన్ సముద్రాల వేణుగోపాలచారిని హైదరాబాద్‌లోని ఆయన కార్యాలయంలో ముధోల్ మాజీ ఎంపిటిసి పోతన్నయాదవ్, టిఎస్ఐడిసి విశ్రాంత డిప్యూటీ ఈఈ జి.గురప్పలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముధోల్ నియోజకవర్గ అభివృద్ది కోసం ఇరిగేషనల్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ ద్వారా నిధులు మంజూరు చేయాలని చైర్మెన్‌ను పోతన్న యాదవ్ కోరారు. ఈ సందర్భంగా వేణుగోపాలచారికి పుష్పగుచ్చం అందజేసి శాలువతో ఘనంగా సన్మానించారు.

# బిఆర్ఎస్ పార్టీలో చేరిన పలువురు కాంగ్రెస్ నాయకులు

**- సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీలో చేరికలు**

**- సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్**



**గొల్లపల్లి,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం మల్లన్నపేట (తిర్మలాపూర్) గ్రామ కాంగ్రెస్ పార్టీ నుండి మాజీ సర్పంచ్ చిన్న గంగయ్య, ముత్యాల గంగన్న, ముత్యాల గంగారాం, గంగయ్య, శంకర్, రాజు, వేణుమాధవ్, మల్లయ్య, కార్యకర్తలు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై మంగళవారం కరీంనగర్ క్యాంపు కార్యాలయంలో సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్, యంపి బోర్లకుంట వెంకటేష్‌నేతల సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్బంగా మంత్రి మాట్లాడుతూ సిఎం కెసిఆర్ ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శమని,అందుకే ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి నక్క శంకరయ్య, జెడ్పిటిసి గోస్కుల జలేందర్, చెందోళి ప్యాక్స్ చైర్మన్ వెంకటమాధవరావు, రైతుబంధు సమితి అధ్యక్షులు సిద్దెంకి మల్లారెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు బండి విజయ్, బిఆర్ఎస్ నాయకులు వెంకటి, భూమయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధ ఆశ్రమ భవన నిర్మాణానికి శంఖుస్థాపన



**సుల్తానాబాద్, ప్రభాతవార్త :** పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని మార్కండేయ కాలనీలో రెండు ఎకరాల స్థలంలో వృద్ధ ఆశ్రమ భవన నిర్మాణానికి మంత్రి కొప్పుల ఈశ్వర్ శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎంతోమంది తమ తల్లిదండ్రులను పట్టించుకోకుండా ఇబ్బందులు పెడుతున్న తరుణంలో ముఖ్యమత్రి కేసీఆర్ వృద్ధ ఆశ్రమ భవనాలను ఏర్పాటు చేసి వారికి అన్ని రకాల వసతుల సౌకర్యాలను కల్పింస్తూ ప్రభుత్వం చర్యలు తీసుకోవడం ప్రజలందరు హర్షిస్తున్నారన్నారు. ఎంపీ వెంకటేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ నిరంతరం శ్రమిస్తూ తెలంగాణ అభివృద్ధి కోసం పాటుపడుతున్నాడని దేశంలో ఎక్కడా లేని సంక్షేమ పథకాలను తెలంగాణలో స్థాపించి అన్ని వర్గాల ప్రజల మద్దతు పొందుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి, గ్రంధాలయ చైర్మన్ రఘువీర్‌సింగ్, జిల్లా కలెక్టర్ సంగీత సత్యనారాయణ, ఎంపీపీ బాలజీ రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర మౌనిక, మున్సిపల్ చైర్‌పర్సన్ ముత్యం సునీత, కౌన్సిలర్లు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ పాఠశాలలను ప్రారంభోత్సవానికి సన్నద్ధం చేయాలి

**- కంటి పరీక్షలు నిర్వహించేందుకు పక్కా కార్యాచరణ అమలు**

**- జిల్లా కలెక్టర్, డాక్టర్ సంగీత సత్యనారాయణ**



**ఓదెల, ప్రభాత వార్త:** ఓదెల మండలంలోని " మన ఊరు - మన బడి " కింద ఎంపిక చేసిన మోడల్ పాఠశాలలను ప్రారంభోత్సవానికి సన్నద్ధం చేయాలని జిల్లా కలెక్టర్, డాక్టర్ సంగీత సత్యనారాయణ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం గుండ్లపల్లి, భీమరపల్లి గ్రామాల్లో మన ఊరు మన బడి పనులను అలాగే ఓదెల, కొలనూర్ గ్రామపంచాయతీల్లో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొలనూర్ గ్రామంలో ఉన్న 4862 మంది జనాభా కోసం జనవరి 19 నుంచి ఫిబ్రవరి 10 వరకు 16 రోజులు ఓదెల మండల కేంద్రంలో ఉన్న 8366 మంది జనాభాకు పరీక్షలు నిర్వహించుటకు జనవరి 19 నుంచి ఫిబ్రరి 27 వరకు 27 రోజుల పాటు గ్రామాలలో కంటి వెలుగు క్యాంపు నిర్వహించడం జరుగుతుందని, గ్రామ ప్రజలు షెడ్యూల్ ప్రకారం శిబిరాలకు హాజరై ప్రభుత్వం అందించిన అవకాశాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు. కంటి వెలుగు క్యాంపు నిర్వాహణ సమయంలో అవసరమైన వారికి రీడింగ్ కళ్ళద్దాలు పంపిణీ చేయాలని, ప్రిస్క్రిప్షన్ కళ్ళద్దాలు అవసరమైన వారి వివరాలు యాప్‌లో నమోదు చేసిన 15 రోజులలో పిహెచ్‌సికు కంపెనీ నుంచి చేరుతాయని, వాటిని త్వరితగతిన సంబంధిత లబ్ధిదారులకు అందించాలని తెలిపారు. కంటి వెలుగు క్యాంపు నిర్వహణ సమయంలో డాటాఎంట్రీ పకడ్బంధీగా నమోదు చేయాలని, ప్రతి రోజు అందుబాటులో ఉన్న రీడింగ్ కళ్ళద్దాలు స్టాక్‌పై అంచనా వేసుకోవాలని, అవసరమైన కళ్ళద్దాల సంఖ్యను ముందుగానే తెలియజేయాలని కలెక్టర్ సూచించారు. ఓదెల మండలంలో మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా మోడల్ పాఠశాలలుగా ఎంపిక చేసిన భీమరపల్లి, గుండ్లపల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాల, ఉన్నత పాఠశాలను సందర్శించి జరుగుతున్న పనులను పరిశీలించారు. ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా మన ఊరు మన బడి మోడల్ పాఠశాలలను ప్రారంభించేందుకు నిర్ణయం తీసుకుందని, అప్పటి వరకు పెండింగ్‌లో ఉన్న చిన్న చిన్న పనులు పూర్తి చేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని సూచించారు. ఓదెల మండలంలో ఎంపిక చేసిన మోడల్ పాఠశాలలో గ్రౌండ్ లెవెలింగ్ చేయాలని, మొక్కలు నాటి గ్రీనరీ పెంచాలని, పాఠశాలలకు మంచి లుక్ వచ్చే విధంగా తయారు చేయాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కునారపు రేణుకా దేవి, తహశీల్దార్ కె. రమేష, ఎంపిడివో జి. సత్తయ్య, ఎంపివో వాజీద్, ఎంఈఓ అరెపల్లి రాజయ్య, మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, సామ మనమ్మ, శంకర్, ములుగు తిరుపతి రెడ్డి, కల్లపల్లి సరిత రవి, ఎంపిటిసిలు బోడకుంట లక్ష్మి చిన్న స్వామి, ఆరెల్లి సరోజన మొండయ్య, ఐరెడ్డి సరోజన, కిషన్ రెడ్డి, కారంగుల శ్రీనివాస్, ప్రజా ప్రతినిధులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆస్తుల రక్షణకు అనుక్షణం అప్రమత్తంగా ఉండాలి : చీఫ్ సెక్యూరిటీ అధికారి

**రామగిరి, జనవరి24, ప్రభాతవార్త:** సింగరేణి సంస్థలోని ఆస్తులను కాపాడటంకు భద్రత సిబ్బంది అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని చీఫ్ సెక్యూరిటీ అధికారి సిహెచ్.శశిధర్ రాజ్ మంగళవారం అన్నారు. వివరాల్లోకి వేళ్ళితే రామగిరి మండలంలోని సింగరేణి సంస్థలో ఆర్జీ3 ఏరియాలోని వివిధ చెక్‌పోస్టులను ఎస్ఎస్ఓ ఇనుగాల లక్ష్మినారాయణతో కలిసి పరిశీలించడంతో చెక్‌పోస్టుల వద్ద రికార్డులను పరిక్షించి తదితర ప్రాంతాల్లో ఆయన పర్యాటించారు. అనంతరం ఆర్జీ3 జీయం వెంకటేశ్వర రావును కలిసి ఏరియాలోని గనుల్లో భద్రత వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సంస్థలోని ఆస్తులను కాపాడటంలో భద్రత సిబ్బంది అనుక్షణం అప్రమత్తంగా ఉండే విధంగా తగుచర్యలు తీసుకోవలన్నారు. సూచించారు. విధుల నిర్వహణ సమయంలో సెక్యూరిటీ గార్డులకు ఏదైన సమస్యలు తలెత్తుతే తమపై అధికారులకు తెలియజేసి నిరతరంగా సంస్థ ఆస్తులను కాపాడటంలో తమ వంతుకృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీరు ఎలీషా, జూనియర్ ఇన్స్పెక్టర్ రాజయ్య, మురళీ తదితర అధికారులున్నారు.



## విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

**- సీనియర్ సివిల్ జడ్జీ**



**వీణవంక, ప్రభాత వార్త:** విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని హుజురాబాద్ సీనియర్ సివిల్ జడ్జీ డివి నాగేశ్వర్ రావు అన్నారు. మంగళవారం వీణవంక మండలంలోని ఘన్ముకుల మోడల్ స్కూల్‌లో జాతీయ బాలికల దినోత్సవం ఘనంగా జరిగింది. దీనికి ముఖ్య అతిధిగా హాజరైన సీనియర్ సివిల్ జడ్జీ మాట్లాడుతూ.... 18 సంవత్సరాల లోపు వయసు కలిగిన బాల బాలికలకు రక్షణ కల్పించేందుకు ప్రభుత్వాలు ఫోక్సో చట్టం తీసుకువచ్చాయని, బాల బాలికలపై లైంగిక వేధింపులకు పాల్పడే వారికి కఠిన శిక్షలు విధించడం, వారికి వేధింపులు, అత్యాచారాల నుండి రక్షణ కల్పించడం చట్టం ప్రధాన ఉద్దేశ్యమని అన్నారు. విద్యార్థులకు ఏ రకమైన వేధింపులు ఎదురైన వెంటనే తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు తెలియజేసి చట్టం దృష్టికి తీసుకువస్తే న్యాయం జరుగుతుందన్నారు. జూనియర్ సివిల్ జడ్జీ అలేఖ్య మాట్లాడుతూ.... బాల బాలికలు చట్టాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ శ్రీనివాస్ రెడ్డి, న్యాయవాదులు శ్రీనివాస్, అరుణ్ కుమార్, ఎస్ఐ శేఖర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయుడు కె. వేణుగోపాల రెడ్డితో పాటు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులను విస్మరించేవారు శిక్షార్హులే

**- అదనపు కలెక్టర్ బిఎస్ లత**



**జగిత్యాల,ప్రభాతవార్త :** వయోవృద్ధులైన తల్లిదండ్రుల సంరక్షణ భద్రత కల్పించాల్సిన బాధ్యత పిల్లలదేనని,వారిని విస్మరించేవారు శిక్షార్హులేనని జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత అన్నారు.మంగళవారం అడిషనల్ కలెక్టర్ ఛాంబర్‌లో తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ ఆధ్వర్యంలో అడిషనల్ కలెక్టర్ బిఎస్ లతను జిల్లా సీనియర్ సిటీజన్స్ ప్రతినిధులు కలిసి అసోసియేషన్ డైరీ-2023,సీనియర్ సిటీజన్స్ చట్టం అవగాహన పిలుపు పుస్తకాన్ని అందజేశారు.ఈ సందర్బంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ సీనియర్ సిటీజన్స్ డైరీ,పిలుపు ప్రత్యేక సావనీర్లు వయోవృద్ధుల సంరక్షణ చట్టంపై అవగాహనకు దర్శిణులుగా ఉన్నాయని అభినందించారు.సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ మాట్లాడుతూ తమ రాష్ట్ర అధ్యక్షుడు పి.నర్సింహారావు సూచనలతో ఈ డైరీ,ద్వైమాస పిలుపు మాసపత్రికలు రూపొందించబడ్డాయని,ఉన్నత రాష్ట్ర స్థాయి అధికారిగా రిటైర్డ్ అయిన ఆయన పట్టుదలతోనే తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ 2016 ఏర్పాటు అయ్యి 33 జిల్లాల్లో సీనియర్ సిటిజన్స్ సంరక్షణ,వారి సమస్యల పరిష్కారం కోసం పని చేస్తున్నట్లు వివరించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ సిటీజన్స్ జిల్లా కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,ఉపాధ్యాక్షులు పిసి హన్మంతరెడ్డి, బొల్లం విజయ్,ఎండి యాకూబ్, అశోక్ రావు, వి.ప్రకాష్, బోబ్బాటి కరుణ తదితరులు పాల్గొన్నారు.

## జిఎంను కలిసిన చీఫ్ సెక్యూరిటీ అధికారి

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** సింగరేణి ఆర్జీ 2 జిఎం ఎ.మనోహర్‌ను జిఎం ఛాంబర్‌లో చీఫ్ సెక్యూరిటీ అధికారి శశిధర్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆర్జీ 2 ఏరియా సెక్యూరిటీ మ్యాన్ పవర్, పోస్టులు, సంస్థ ఆస్తుల పరిరక్షణకు తీసుకోవాల్సిన విషయాలపై చర్చించారు. వారి వెంట ఆర్జీ 2 ఏరియా సీనియర్ సెక్యూరిటీ అధికారి పివి.రమణ, ఆర్జీ 3 సెక్యూరిటీ అధికారి లక్ష్మినారాయణ ఉన్నారు.

